



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

యువ హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన షహీద్ దివస్ సందర్భంగా, ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారి స్మృతికి నివాళులు అర్పిద్దాం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# వైసీపీకి మరణశాసనమే!

## చంద్రబాబు చాణక్యానికి వైసీపీ మైండ్ బ్లాంక్



**ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనూరాధ ఘనవిజయం**

**అంతరాత్మ ప్రబోధం బాటపట్టిన నలుగురు వైసీపీ ఎంఎల్‌ఏలు**

**వైసీపీ పతనానికి పట్టభద్రుల ఎన్నికలో తొలి అడుగు**

**తాజా ఎన్నికలో మలి అడుగు**

**వచ్చే ఎన్నికల్లో తుది అడుగుతో పాతాళంలోకి వైసీపీ**

ఆంధ్రప్రదేశ్ లో అధికారపార్టీ అరాచకపాలనకు కౌంట్ డౌన్ మొదలైంది. శాసనమండలి ఎంఎల్‌ఏ కోటా ఎన్నికలో అధికార పార్టీకి చావుదెబ్బ తగిలింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిలబెట్టిన పంచుమర్తి అనూరాధ ఘనవిజయం సాధించారు. సాధారణ ఎన్నికల ముందు లభించిన ఈ విజయం టిడిపి లో నూతనోత్సాహాన్ని రేకెత్తిస్తే, వైసీపీ ని నైరాశ్యంలో ముంచెత్తింది. ఒక రకంగా వైసీపీకి ఈ ఎన్నికలో ఓటమి మరణశాసనమే. ఈ విజయంతో సాధారణ ఎన్నికలలో విజయానికి టిడిపి కేవలం అడుగు దూరంలో పడింది. రాష్ట్రంలో 108 అసెంబ్లి నియోజకవర్గాలలో జరిగిన పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో విద్యావంతుల తీర్పుతో వైసీపీ కౌంట్ డౌన్ లో తొలి అడుగు పడింది. తాజాగా ఎంఎల్‌ఏ కోటా ఎన్నికలో సొంత పార్టీ ఎంఎల్‌ఏ లే వైసీపీ పై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. దీంతో కౌంట్ డౌన్ లో మలి అడుగు పడినట్లయింది. రానున్న ఎన్నికలలో వైసీపీ పతనం, టిడిపి ఘనవిజయం దిశగా తుది అడుగు పడేందుకు మార్గం సుగమమైంది. ఎనికలు ఏ క్షణంలో జరిగినా ఆ లాంఛనం పూర్తికానున్నది. ఒక వైపు ప్రజలు, మరోవైపు సొంత పార్టీ ప్రజాప్రతినిధులు సైతం ఎదురు తిరగటంతో వైసీపీ జారుడుమెట్ల పైకి చేరుకుంది. అరాచక పాలనపై ప్రజలలో మొదలైన మార్పు 2లో

## దేవుడి స్క్రిప్ట్ : లోకేష్

2019 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి 23 సీట్లు రావటం దేవుడి స్క్రిప్ట్ అంటూ వైసీపీ నాయకులు అవహేళన చేశారు. ఇప్పుడు అదే స్క్రిప్ట్ వైసీపీ పునరావృతం అయింది. ఎంఎల్‌ఏ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో టిడిపి అభ్యర్థి 23 ఓట్లతో ఘనవిజయం సాధించారు. 23 వ తేదీన జరిగిన ఎన్నికలో 23 ఓట్లతో వైసీపీకి పతనం ప్రారంభం అయింది. టిడిపి కి విజయం చేకూరింది. ఇది కదా దేవుడి స్క్రిప్ట్ అంటే జగన్ గారూ... అంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.

## అదనంగా మరో 90 రోజులు గడువు ఇవ్వండి

### గ్రూప్ 1 మెయిన్స్ అభ్యర్ధులపై సిఎం కు లేఖ రాసిన లోకేష్

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్ పరీక్షకి అభ్యర్థులు ప్రిపేర్ అయ్యేందుకు మరో 90 రోజులు అదనపు సమయం కేటాయించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



కోరారు. ఈమేరకు ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి గురువారం లేఖ రాశారు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి , సీఎం అయ్యాక ఆ మాటే మరిచిపోయారని లేఖలో జగన్ రెడ్డిని ప్రశ్నించారు. ఓ వైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీకాక, మరోవైపు ప్రయివేట్ ఉద్యోగాలు లేక యువత నిరాశానిస్పృహలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్ల తరువాత విడుదల 2లో



గత ప్రభుత్వం కట్టిన టిడ్కో ఇల్లు ఇవ్వరు మీరేమో ఇల్లు కట్టివ్వరు, మా బతుకులు రోడ్డు మీదే కదయ్యా!



## చంద్రన్న చెక్కిన శిల్పం అనూరాధ


- మండలి గెలుపు రాష్ట్ర చరిత్రకు మరో మలుపు
- విజయవాడ మేయర్ గా జాతీయ స్థాయిలో గుర్తింపు
- చంద్రబాబు, లోకేష్ ల నమ్మకాన్ని నిలబెడతానన్న అనూరాధ

శాసనమండలి ఎంఎల్‌ఏ కోటా స్థానానికి జరిగిన ఉత్కంఠ భరిత ఎన్నికలో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనూరాధ ఘనవిజయం సాధించారు. విజయానికి అవసరమైన ఓట్ల కంటే ఒక ఓటు అదనంగా లభించింది. అనూరాధ విజయంతో అధికార పార్టీ దూకుడుకు కళ్లెం పడింది. మండలిలో ఎంఎల్‌ఏ కోటా స్థానానికి జరుగనున్న ఎన్నికలో పార్టీ అభ్యర్థిని నిలపాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం సంచలనమ యింది. అదేవిధంగా 2లో

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు




**తమిళనాట విజయకేతనం**

అన్న ఎన్.టి.ఆర్.
మొట్టమొదటిసారి
శ్రీరాముని పాత్రలో నటించిన
తమిళ సినిమా
"సంపూర్ణ రామాయణం"
264 రోజులు విజయవంతంగా
ప్రదర్శించబడినది.

– టి.డి.జనార్థన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం



**మన చంద్రన్న**

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

**విద్యా వ్యవస్థ పటిష్టం**

38,000 పాఠశాలలు
నిర్మాణం చేసి 1.6 లక్షల
ఉపాధ్యాయులను
నియమించి విద్యా
వ్యవస్థను పటిష్టం చేశారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

# చంద్రన్న చెక్కిన శిల్పం అనూరాధ

మొదటిపేజి తరువాయి..

ఆ స్థానానికి బీసీ లలో అత్యంత ప్రధానమైన చేనేత వర్గానికి చెందిన మహిళ పంచుమర్తి అనూరాధను నిలపాలన్న చంద్రబాబు నిర్ణయం ప్రత్యర్థి శిబిరంలోనూ కలకలం రేకెత్తించింది. పట్టభద్రుల ఎన్నికలో మాదిరి ఎంఎల్‌ఏ కోటాఎన్నికలోనూ అభ్యర్థి ఎంపిక ప్రధాన పాత్ర పోషించింది. ఈ విజయానికి అనూరాధ అన్నివిధాల అర్హురాలు. పార్టీలో నిబద్ధత, సచ్ఛీలత కలిగిన నాయకురాలుగా అనూరాధకు మంచి పేరున్నది. అంతేగాక పార్టీకి వీరవిధేయురాలు. ఉన్నత విద్యావంతురాలు అయిన అనూరాధ ఎన్నో వేదికలపై పార్టీ గళాన్ని వినిపించారు. విజయవాడ నగర మేయర్ గా అనూరాధ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఆరోగ్యం సహకరించక పోయినప్పటికీ కేవలం పార్టీ పట్ల నిబద్ధత, సంకల్పబలంతో అనూరాధ సమర్థవంతమైన నాయకురాలిగా గుర్తింపు పొందారు. ఒకరకంగా చెప్పాలంటే పార్టీ అధినేత చంద్రబాబుకు, అనూరాధ భక్తురాలు. చంద్రబాబు మాటే ఆమె శిరోధార్యంగా భావిస్తారు. అనూరాధను అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి ఆమె గెలుపొందే వరకూ చంద్రబాబు అన్నీ తానే అయి చూసుకున్నారు. సరైన సమయంలో ఒక బీసీ మహిళకు గుర్తింపు ఇవ్వటం ద్వారా చంద్రబాబు ఆ వర్గాలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నదీ మరోసారి తేటతెల్లం అయింది. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో అనూరాధ ఒక్క చిన్న వివాదం సైతం లేకుండా కొనసాగుతున్నారు. పార్టీ క్లిష్ట సమయా లలోనూ ఆమె పార్టీని వెన్నంటే వున్నారు. వివిధ మాధ్యమాల ద్వారా పార్టీ గళాన్ని అనూరాధ సమర్థంగా వినిపించారు. 2009 లో సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో 11 రోజులపాటు నిరాహార దీక్ష జరిపారు. అదే ఏడాది సెప్టెంబరు లో జరిగిన హైదరాబాదు నగరపాలక సంస్థ ఎన్నికలలో పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించి చంద్రబాబు ప్రశంసలు పొందారు.ముస్సోరీ లోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ అడ్మినిస్ట్రేషన్ ఐఏఎస్ శిక్షణ పొందేవారికి సుపరిపాలనలో ఉద్యోగులు. రాజకీయనాయకుల మధ్య వుండే సంబంధాలపై ఉపన్యాసం చేశారు. తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీష్ భాషలను అనర్గళంగా మాట్లాడగలరు. 2009 నుంచి ఇప్పటివరకు వివిధ చానెళ్ల లో దాదాపు 1800 చర్చా గోష్టులలో అనూరాధ పాల్గొన్నారు. పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలిగా వున్నారు. శాసనమండలి సభ్యురాలిగా ఎన్నికైన అనూరాధ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వున్నారు. అనూరాధ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నాయి.

**అందరి నమ్మకాన్ని నిలబెడతా**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు తనపై ఎంతో నమ్మకంతో అభ్యర్థిగా ఎంపిక చేశారని అనూరాధ చెప్పారు. గెలుపొందిన అనంతరం అనూరాధ మాట్లాడుతూ పార్టీ తనపై వుంచిన నమ్మకాన్ని తాను వమ్ము కానీయనని చెప్పారు. తన గెలుపు కోసం సహకరించిన శాసనసభ్యులు, ఎంతగానో ప్రోత్సహించిన పార్టీ శ్రేణులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# అధర్మంపై ధర్మం గెలుపు

## అనూరాధ విజయంపై కన్నా వ్యాఖ్య



అధర్మంపై ధర్మం గెలిచింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనూరాధ ఘన విజయమే అందుకు నిదర్శనం. అని తెలుగుదేశం పార్టీ నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కన్నా ట్విట్టర్ వేదికగా స్పందించారు. పట్టభద్రుల నియోజక వర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం తోనే వైసీపీ పతనం మొదలైందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. అదేవిధంగా వైసీపీ ఎమ్మెల్యేలు అరాచకపాలన అంతం కావాలని కోరుకుంటున్నట్టు ఈ ఎన్నిక ద్వారా స్పష్టం అయిందని ఆయన పేర్కొన్నారు.

# అదనంగా మరో 90 రోజులు గడువు ఇవ్వండి

మొదటిపేజి తరువాయి..

చేసిన గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసి క్వాలిఫై అయిన అభ్యర్థులకు ప్రిపేర్ అయ్యే సమయం తక్కువగా ఉండడం వారిని ఆందోళనకి గురి చేస్తోందన్నారు. ప్రిపరేషన్ కోసం 90 రోజుల కంటే తక్కువ సమయం ఇవ్వడం, మెయిన్స్ పరీక్షకు సిద్ధం కావడానికి ఏడు పేపర్లు పూర్తి చేయాల్సి ఉన్నందున టెన్షన్ పడుతున్నారని సీఎంకి లేఖలో వివరించారు. మెయిన్స్ ప్రిపరేషన్‌కి ఇచ్చిన గడువుకి అదనంగా మరో 90 రోజుల సమయం కేటాయించాలని సీఎంని లేఖలో కోరారు.

**ఏపీపీఎస్సీ చైర్మన్ కు లేఖ**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కోసం ఇచ్చిన 85 రోజుల సమయం చాలదని, మరో 3 నెలల అదనపు సమయం ఇవ్వాలని కోరుతూ ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతం సవాంగ్‌కి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ రాశారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష క్వాలిఫై అయిన అభ్యర్థులు ప్రిపరేషన్ కోసం కేవలం 85 రోజులే ఇచ్చారని, ఏడు పేపర్లు ప్రిపేర్ కావడానికి ఈ సమయం చాలదని పేర్కొన్నారు. మెయిన్స్ పరీక్షకు అన్ని అంశాలలో అవసరమైన లోతైన జ్ఞానం, లోతైన విశ్లేషణ చేసేందుకు ఈ మూడు నెలల సమయం సరిపోదని వివరించారు. మెయిన్స్ పరీక్షకు మరో మూడు నెలల అదనపు సమయం పొడిగించాలని లేఖ ద్వారా చైర్మన్‌ని కోరారు. కొత్తవారితోపాటు, ఉద్యోగాలు చేసుకుని గ్రూప్-1 రాసేవారికి ఈ అదనపు సమయం ప్రిపేర్ కావడానికి ఎంతో ఉపయోగపడుతుందని లోకేష్ అభిప్రాయపడ్డారు.

# వైసీపీకి మరణశాసనమే!

మొదటిపేజి తరువాయి..

తిరుగుబాటుగా మారిందన్న విషయం వైసీపీ నేతలకు సైతం అవగతం అయింది. అందుకే ఈ ఎన్నికలో వారిలో కొంతమంది అంతరాత్మప్రబోధం బాట పట్టారు. ఈఎన్నికలో అద్భుత విజయానికి కర్త, కర్మ, క్రియ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడే నని చెప్పవచ్చు. శాసనమండలి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నాటి నుంచే చంద్రబాబు తన వ్యూహాలకు పదునుపెట్టసాగారు. ముందుగా మూడు పట్టభద్రుల నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించారు. మూడు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఉన్నత విద్యావంతులు, సచ్ఛీలత, పోరాట పటిమ వున్న అభ్యర్థులను ఎంపిక చేసి విద్యావంతులకు మంచి సందేశం పంపించారు. అనంతరం తనదైన శైలిలో ప్రచార వ్యూహమ్ రూపొందించారు. అసెంబ్లి సెమెంట్ ల వారీగా పార్టీ పరిశీలకులను పంపించి, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ప్రచారం చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. విరామమెరుగక ప్రతిరోజూ మూడు నియోజకవర్గాలలోనూ పరిస్థితులు సమీక్షించారు. అనంతరం ఎన్నిక రోజు పోలింగ్ అత్యధికంగా జరిగేలా పార్టీ శ్రేణులను సమాయత్తం చేశారు. చివరగా ఓట్ల లెక్కింపు రోజు రెండు రోజులపాటు క్షణక్షణం పరిస్థితిని సమీక్షిస్తూ పరిస్థితులకు అనుగుణంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఆయా అభ్యర్థుల విజయం వెనుక చంద్రబాబు ఇంతటి శ్రమ దాగి వుంది. అదే పద్ధతిలో ఎంఎల్‌ఏ కోటా ఎన్నికను సైతం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. వాస్తవానికి టిడిపి తరపున 23 మంది ఎంఎల్‌ఏలు గెలుపొందారు. అయితే వారిలో నలుగురు అధికార పార్టీ పంచన చేరారు. అయినప్పటికి ఎంఎల్‌ఏ కోటా ఎన్నికలో అధికార పార్టీ ఎంఎల్‌ఏ లు పలువురు అంతరాత్మప్రబోధానుసార మార్గం ఎంచుకున్నారు. పార్టీకి చెందిన 19 ఓట్లతో పాటు నాలుగు అదనంగా మొత్తం 23 మంది టిడిపి అభ్యర్థికి ఓటు వేయటంతో అనూరాధ విజయం నల్లేరుపై నడకయింది. వాస్తవానికి ఈ ఎన్నికలలో వైసీపీ ఎంఎల్‌ఏ ల ఓట్ల కోసం టిడిపి ఏ స్థాయిలోనూ ప్రయత్నం చేయలేదు. టిడిపి నాయకులు ఎవరూ తొందరపడకుండా జాగ్రత్త వహించారు. అదేసమయంలో వైసీపీ 156 మంది సభ్యుల బలం కలిగివున్నప్పటికి విజయంకోసం సర్వశక్తులూ ఒడ్డాల్సిన పరిస్తితి ఏర్పడింది. సొంత ఎంఎల్‌ఏ లపైనే నిఘా ఎన్నికలలో గెలుపోటములు సహజమే అయినప్పటికి అనూరాధ గెలుపు సరైన సమయంలో టిడిపి విజయసోపానానికి, వైసీపీ పతనానికి నాందిగా నిలిచింది. వైసీపీ ఎంఎల్‌ఏ లలో మొదలైన తిరుగుబాటు ధోరణి మరింత ఉధృతంగా బహిర్గతం కాగలదని అంచనా వేస్తున్నారు. ఎన్నికలు సమీపించే కొద్దీ చాలామంది నాయకులు వైసీపీ ని వీడేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

# పంచుమర్తి అనురాధకు అభినందనల వెల్లువ

### ఇది ప్రజా విజయం: బాలకృష్ణ



ఎమ్మెల్యేల కోటా నుంచి టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలుపును ప్రజావిజయంగా ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణ అభివర్ణించారు. ఆమె విజయాన్ని అన్ని వర్గాల గెలుపుగా ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఆమె సునాయాసంగా విజయం సాధించడం స్ఫూర్తిదాయమని బాలకృష్ణ అన్నారు. మొన్నటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన మూడు స్థానాల్లో, ఇప్పుడు పోటీ చేసిన ఒక స్థానంలో గెలవడం అద్భుతమని పేర్కొన్నారు. చంద్రబాబు పోరాట స్ఫూర్తికి, లోకేష్ యువ గళోత్సవానికి, తెలుగుదేశం కార్యకర్తల సమిష్టి కృషి కి, ఈ విజయం నిదర్శన మని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే సాధారణ ఎన్నికల్లో కూడా ఎన్నికల్లో కూడా టీడీపిని విజయ పథంలో నడిపించడం ప్రజలందరి కర్తవమని అన్నారు.

### ఇది ప్రజా విజయం: కంభంపాటి



ఎమ్మెల్సీగా పంచుమర్తి అనురాధ విజయం అభినందనీయమని మాజీ ఎంపీ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె గెలుపున కు కృషి చేసిన ఎమ్మెల్యేలు, నాయకులను ఆయన ప్రశంసించారు.ఈ విజయం టిడిపి కార్యకర్తల్లో కొత్త జోష్ నింపిందని, ఇది బీసీ ఎస్సీ, ఎస్టీ, సమిష్టి ముస్లింల విజయమని ఆయన అభివర్ణించారు. నిన్న మూడు స్థానాల్లో, నేడు ఒక స్థానంలో గెలుపొందడం పార్టీ పోరాట స్ఫూర్తికి అద్దం పడుతుందన్నారు.



శాసన మండలికి పంచుమర్తి అనురాధ ఎన్నిక చరిత్రాత్మకమైనది. మార్పుకు సంకేతం. ప్రజలతో పాటు వైసీపీ ఎంఎల్ఏల విశ్వసాన్ని కూడా ముఖ్యమంత్రి కోల్పోయారు. తెలుగు దేశం పార్టీకి అంకిత భావం గల బలహీనవర్గాల నాయకురాలు, విజయవాడ మేయర్‌గా సమర్థవంతంగా పనిచేసిన పరిపాలనాదక్షురాలు అనురాధకు అవకాశం కల్పించిన ప్రియతమనేత శ్రీచంద్రబాబు నాయుడుకి, ఓటువేసి గెలిపించిన శాసనసభ్యులకు కృతజ్ఞతాభివందనాలు. అనురాధకి అభినందనలు.

- మండలి బుద్ధ ప్రసాద్, మాజీ ఉపసభాపతి





పంచుమర్తి అనురాధ 23 ఓట్లతో అఖండ విజయం సాధించినందుకు గుంటూరు లాడ్జి సెంటర్‌లో సంబరాలు.

# చంద్రబాబు నివాసంలో సంబరాలు





















## పంచుమర్తి అనురాధ విజయం చంద్రబాబు చాణక్యానికి నిదర్శనం

- మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్.



ఈరోజు ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంచుమర్తి అనురాధ గారు 23 ఓట్లతో అఖండ విజయం సాధించినందుకు ఉయ్యూరు లోని విజయలక్ష్మి సూపర్ మార్కెట్ సెంటర్లో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి "శ్రీ నారా చంద్రబాబు నాయుడు" గారి నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేసిన రాజేంద్రప్రసాద్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా బాబు రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ విజయం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చాణక్యత, రాజకీయ అనుభవంతోనే సాధ్యమైందని, ఆదేవిధంగా జగన్మోహన్ రెడ్డి అహంభావానికి, అసమర్థ పాలనకు ఈ ఓటమి నిదర్శనమని, పంచుమర్తి అనురాధ విజయంతో వైసిపి ఎమ్మెల్యేలలో కూడా జగన్ ప్రభుత్వం పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమైందని, రేపు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలిచి, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగు పెడతారని రాజేంద్రప్రసాద్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, తెదేపా సీనియర్ నాయకులు కూనపురెడ్డి వాసు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, పదో వార్డ్ కౌన్సిలర్ పల్యాల శ్రీనివాస్, పరిమి భాస్కర్,నడిమింటి పైడయ్య,కోగంటి శీను, భవాని, కటారి తిరుపతిరావు, జగరోతు లక్ష్మణ, నడిమింటి అనిల్, ఆరేపల్లి సుబ్బారావు,చలపాటి శ్రీను, రాజులపాటి వెంకట్, జంపాన నరసింహారావు, లంకే అప్పలనాయుడు, జంపన చైతన్య, కర్నాటి అన్నమయ్య, షఫీ, జబి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర

చైతన్యరథం
https://www.telugudesam.org/



నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని నాడు ఎన్నికల్లో చెప్పిన విషయం మరిచిన జగన్ ప్రభుత్వం. కోట్లు మంజూరు చేసి ఆశలు కల్పిస్తూ మభ్య పెడుతున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు.

- కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే

## భగత్ సింగ్ త్యాగం అఖండ భారతం గుర్తుంచుకుంటుంది

మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్



రాజాం పట్టణం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో భగత్ సింగ్ 92 వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్.భారత స్వాతంత్ర్య పోరాటానికి అసమానమైన కృషి చేసిన మహానుభావులు ఆయిన విప్లవకారుడు భగత్ సింగ్ త్యాగం అఖండ భారతం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని అన్నారు. బ్రిటీష్ వలసవాదం భగత్ సింగ్‌ను చంపగలిగినప్పటికీ, అతని ఆలోచనలు విస్తృత పరిధిని కలిగి దేశానికి స్ఫూర్తిని నింపారని గుర్తుచేశారు.భగత్ సింగ్ కు దేశభక్తి భావం చాలా చిన్న వయస్సు నుండి అతనిలో ఇమిడి ఉందన్నారు,అతను జాతీయవాదానికి విలువనిచ్చి బ్రిటీష్ పాలన నుండి విముక్తి పొందిన స్వతంత్ర భారతదేశం కోసం ఆయన పోరాటం చిరస్మరణీయం అని కోండ్రు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ కార్యాలయం పున: ప్రారంభోత్సవం

- మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



శ్రీ శుభకృత నామ సంవత్సర ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా అనకాపల్లి పట్టణంలోని గవరపాలెంలో టిడిపి కార్యాలయాన్ని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ పున: ప్రారంభించారు. ఈ సందర్భంగ పార్టీ కార్యాలయంలో వేదపండితులు పంచగా శ్రవణం నిర్వహించారు. 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, నాయకులు, కార్యకర్తల త్యాగాలు వృదా కావున్నారు. జగన్ దుర్మార్గపు పాలనకు ప్రజలు చరమగీతం పాడాలన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న జగన్ ప్రభుత్వం

మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు



గిరిజన పల్లెలను, మెట్టప్రాంత ప్రజలను విస్మరించి అస్మదీయులకు నీటి కేటాయింపులు చేయడం అధికార దుర్వినియోగానికి పాల్పడటమేనని మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు త్రాగు, సాగునీరు లేక అల్లాడుతుంటే జగన్ రెడ్డి గిరిజన పల్లెలను, మెట్టప్రాంత ప్రజలను బలిపెడుతూ పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన అదానీ, షిరిడీసాయికి నీటిని కేటాయించడం దేనికి నిదర్శనం? జగన్ రెడ్డి ప్రభుత్వం కమీషన్ల కోసం ఇప్పటికే అవసరం లేకున్నా బహిరంగ మార్కెట్ లో రూ.12 వేల కోట్లకు విద్యుత్ కొనుగోలు చేసారు. విద్యుత్ ఛార్జీలు, అప్పులు కలిపి రాష్ట్ర ప్రజలపై రూ.57 వేల కోట్ల విద్యుత్ భారాలు మోపారు. అది చాలదన్నట్లు నేడు ఉత్తరాంధ్ర అన్నదాతలపై పగబట్టి వారి ఆయకట్టును బీడుపెట్టే కుట్ర చేస్తున్నారు. స్మార్ట్ మీటర్లతో రైతుల మెడకు ఉరితాళ్లు బిగిస్తూ విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశారు. పంప్డ్ స్టోరేజ్ హైడల్ పవర్ కోసం తాండవ, రైవాడ జలాశయాల నుంచి అదానీ గ్రీన్ ఎనర్జీకి 0.393 టీఎంసీలు, షిరిడీసాయికి 0.533 టీఎంసీల నీటిని కేటాయించడం దుర్మార్గం. దీంతో ఉత్తరాంధ్రలో దాదాపు 70 వేల ఎకరాలు రానున్న రోజుల్లో బీడు భూములుగా మారనున్నాయి. జగన్ రెడ్డి ఆదేశాలను గుడ్డిగా అమలు చేసేలా జలవనరుల శాఖ జీవో విడుదల చేయడం శోచనీయం. ఇప్పటికే ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులను పడుకోబెట్టి అక్కడి రైతాంగం పొట్ట గొడుతున్న జగన్ రెడ్డి ఉన్న ఆ కొద్దిపాటి సాగునీటిని కూడా తన అస్మదీయులకు దోచిపెట్టాలని చూస్తున్నాడు. ఇప్పడు అదానీ, షిరిడీసాయిలకు నీళ్లు ఇస్తే త్రాగునీటికి కూడా కటకటలాడాల్సి వస్తుంది. పేదలకు వైద్యం అందిస్తున్న మంగళగిరి ఎయిమ్స్ కు నీరివ్వని జగన్ రెడ్డి అదానీ, షిరిడీసాయిలకుమాత్రం నీరవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.

### టిడిపి విజయంపై హర్షం



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ తరపున బరిలోకి దిగిన పంచుమర్తి అనురాధ గెలుపొందారు. టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మాడుగుల భానుప్రకాష్" హర్షం వ్యక్తం చేశారు. బీసీలు అంటే తెలుగుదేశం అని,బీసీ ప్రజలకు,నాయకులకు టిడిపి ఎప్పుడు అండగా ఉంటుందని ఈ గెలుపులో చంద్రబాబు నాయుడు స్ట్రాటజీ నిదర్శనమని. ఇది తెలుగుదేశం పార్టీకి రానున్న ఎన్నికల్లో గెలుపునకు శుభసూచకం అన్నారు.



## యువగళం పాదయాత్ర భారీ ర్యాలీ

యువగళం పాదయాత్ర 50 వ రోజు చేరుకున్నా సందర్భంగా భారీ ర్యాలీ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు నారా లోకేష్ చేపట్టినా యువగళం పాదయాత్ర 50వ రోజు చేరుకున్నా సంధర్భంగా లోకేష్ బాబుకి సంఘీభావంగా అరకు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు సివేరి సోమలి గారి కుమారుడు సివేరి అబ్రహం ( మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు) భారీ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



## టిడిపి శ్రేణుల విజయోత్సవాలు

ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి తరపున బరిలో దిగిన పంచుమర్తి అనురాధ 23 ఓట్లు రావడంతో ఆమె గెలుపొందిన శుభ సందర్భంగా 80ఫీట్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన మాజీ విప్ కూన రవికుమార్, శ్రీకాకుళం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండలక్ష్మిదేవి, టీడీపీ నాయకులు అనంతరం టపాకాయలు కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

## జగన్ క్యాంపు రాజకీయాలను వైసిపి నేతలే ఛీ కొట్టారు

- కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్
- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా పంచుమర్తి అనురాధ విజయం



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలని సెమీ ఫైనల్స్ అన్నావు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఫోర్లు, సిక్సర్లతో నిన్న ఏకంగా బౌండరీ బయట నిలబెట్టి చెడుగుడు ఆడారు అని కాకినాడ జిల్లా టీడీపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. ఇప్పుడు, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు మాదే అన్నావు. ఐనా, నమ్మకం లేక క్యాంపులు పెట్టావు. ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టావు. ఒక ఎమ్మెల్యేని ఏకంగా చార్టెడ్ ఫ్లైట్ పెట్టి మరీ తెచ్చి ఓట్లు వేయించారు. అయినా, నీకు దిక్కులేకుండా పోయింది. ప్రజా ప్రభుత్వాన్ని, చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీలు, స్థానిక సంస్థల్లో గెలిచాం అంటూ హడావుడి చేశావు. ఆ గెలుపు ఎలా సాధ్యమైందో, ఎన్ని దొంగ ఓట్లు వేసి గెలిచావో కూడా ప్రజలు గుర్తించారు జగన్ రెడ్డి అంటూ కాకినాడ పార్లమెంటు అధ్యక్షుడు జ్యోతుల నవీన్ వైసీపీ ప్రభుత్వాన్ని ఎండ గడుతూ ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ గా విజయం సాధించిన అనురాధ కు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుంది. జగన్ అరాచక పాలనకు చమరగీతం పాడి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలకు సిద్ధంగా వున్నారు.

- వేగుళ్ళ జోగేశ్వరరావు,ఎమ్మెల్యే

# మాజీ ఎంపీపీ కంచుమర్తి వైసిపిని వీడి టిడిపి తీర్థం

## - 200 మందితో జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో చేరిక



జగ్గంపేట మండలం ఇర్రిపాకలోని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ స్వగృహంలో కిర్లంపూడి మండలం రామచంద్ర పురం గ్రామానికి చెందిన కిర్లంపూడి మాజీ ఎంపీపీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచుమర్తి రాఘవ కంచుమర్తి రామలక్ష్మి దంపతులు వారి అనుచరులు 200 మందితో వైసీపీని వీడి జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ సంద ర్భంగా రాఘవ మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల జ్యోతుల నెహ్రూని దూరం చేసుకో వడం జరిగిందని ఏదో ఆశించి అధికార పార్టీ లోకి వెళ్లడం అక్కడ బంగపడడం జరిగిందని మళ్లీ నెహ్రూకి అఖండ మెజార్టీరామచంద్రపురం గ్రామం నుంచి తెచ్చి గెలిపించుకుందామని అన్నారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నాకు రాఘవ అనుంగా సోదరుడని పార్టీలో సముతిత స్థానం కల్పిస్తారని ఎన్నికలు ఇంకా ఒకసంవత్సరం కాలం ఉందని ప్రతి ఒక్కరు రోజుకు రెండు ఓట్లు సంపాదించే విధంగా కష్టపడాలని ఇక్కడ ప్రజాప్రతినిధి ఆర్థి కంగా బలంగా ఉన్నాడని మనం ప్రజల్లోకి వెళ్లి ఓట్లు సంపాదించుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చదరం చంటి బాబు, వీరంరెడ్డి కాశీబాబు తూము కుమార్, నీలం శ్రీను, కుర్ల చిన్నబాబు, అనుకుల శ్రీకాంత్, గుడాల రాంబాబు, బస్వా వీరబాబు, పాతం శెట్టి మురళీకృష్ణ, పాట శెట్టి రవి, కాకిలేటి రాయుడు, బోదిరెడ్ల సుబ్బారావు, గ్రంథం ఈశ్వరరావు, జ్యోతుల రాంబాబు, గేద్దం మూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హరీష్ బాలయోగి పుట్టినరోజు వేడుకలు



అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి పుట్టినరోజు సందర్భంగా అమలా పురంలోని ఎర్రవంతెన సమీపంలోని వారి కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కటింగ్‌లు, పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. హరీష్ బాలయోగి పుట్టినరోజు సంద ర్భంగా ఉదయాన్నే అమలాపురం పట్టణం లోని వెంకటేశ్వరస్వామి వారిని అలాగే పి.గన్నవరం నియోజకవర్గంలోని అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. పట్టణంలోని 12 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు వెలిగట్ల జగదీష్ ఆధ్వర్యంలో 100 కేజీల కేక్ ను హరీష్ కటింగ్ చేయడం జరిగింది. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ గజమాలను హరీష్ బాలయోగికి వేశారు. హరీష్ పుట్టినరోజుని పురష్కారించుకుని పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద గోకరకొండ సూరిబాబు భోజన వసతి ఏర్పాటు చేశారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు హరీష్ బాలయోగికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సార్వత్రిక ఎన్నికల్లో కూడా సైనికుల్లా పోరాడాలి : బడేటి చంటి



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టడం ద్వారా ప్రజలు తమ అభిమతాన్ని తేటతెల్లం చేశారని, ఇదే కఠోర దీక్షా సంకల్పంతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పోరాడాలని టిడిపి ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి బడేటి చంటి పిలుపునిచ్చారు. ఏలూరు పవర్ పేట లోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఉగాది సంబరాలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జై కేతనం ఎగురవేసినందుకు విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ సైకో పోవాలి- సైకిల్ రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటు న్నారడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడమే నిదర్శనమని అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపుపై అమలాపురంలో సంబరాలు



అమలాపురం అసెంబ్లీ టిడిపి కార్యాలయంలో జరిగిన నియోకవర్గ స్థాయి ఉగాది పండగ సంబరాలు, అలాగే మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపుపై సంబ రాలను వివరిస్తూ అమలాపురం అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు రాష్ట్ర పార్టీ తరుపున నియోజకవర్గం స్థాయిలో ఎమ్మెల్సీ విజయోత్సవ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. భట్నవిల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పండితులు మండలిక సుబ్రమణ్యశర్మ పంచాంగ శ్రావణ చేయుగా, అమలాపురం అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు రాష్ట్ర పార్టీ తరుపున నియోజకవర్గం స్థాయిలో ఎమ్మెల్సీ విజయోత్సవ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మాజీ ఎంపీ, అయితాబత్తుల బుచ్చిమహేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి అల్లాడ స్వామినాయుడు , పట్టణపార్టీ అధ్యక్షుడు తిక్కిరెడ్డి నేతాజీ, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల విజయోత్సవ సభ

ఉగాది పండుగ పురష్కారించుకుని ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపొందిన సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కటింగ్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు మొదలైందని ప్రజలంతా తెలుగుదేశం పార్టీని,చంద్రబాబు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు.పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు స్థానాలను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు అత్యంత మెజారిటీ గెలుపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# చింతలపూడిలో టిడిపి టీషర్ట్స్ ఆవిష్కరణ



చింతలపూడి సుప్రీంపేటలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ టీషర్ట్స్‌ను చింతలపూడి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నంబీపాము నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి పట్టణ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు బోడా అనీష్ కుమార్, నియోజవర్గ నాయకులు మారుమూడి థామస్, ఎస్సీ సెల్ కార్యదర్శి కంచర్ల అబ్రహం,దళిత నాయకులు,పట్టణ ఉపాధ్యక్షులు పొదిల రాయప్ప,ఉలవపూడి వెంకట్,యర్రా జానేషు,హెచ్చు యోహాను,పొదిల రాటాలు,యువత రాజా,సురేంద్ర, మనోహర్, కన్నారావు, శివ, అజయ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి జయకేతనం వాల్ పోస్టర్ల ప్రదర్శన

రామచంద్రపురంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో జయకేతనం ఆంధ్రుల విజయం అని, గత నాలుగేళ్లుగా వైసీపీ పాలనలో చీకట్లోనే ఉగాది అని పేర్కొంటూ తెలుగుదేశంపార్టీ విజయం సాధించిన సందర్భంగా రామచంద్రపురం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం బుధవారం వాల్ పోస్టర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పార్టీశ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజల తీర్పుతో వైసీపీకి వణుకు మొదలైంది. అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు టీడీపీ ఎమ్మెల్యేలపై స్పీకర్ సాక్షిగా దాడిచేయడం చూస్తుంటే ఓటమి భయంతోనే ఇటువంటి చర్యలకు తెగబడుతున్నారు. - కన్నా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి

# ముస్లిం మైనారిటీలు ఏకమై వైసిపికి బుద్ధి చెప్పాలి



తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) ఆదేశాల మేరకు టీడిపి మైనారిటీ విభాగం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పశ్చిమ నియోజకవర్గం టీడిపి యువ నాయకులు ఎం ఎస్ బేగ్ గారు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ మాజీ మంత్రి ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి ఒక వైపు ముస్లిం మైనారిటీలు టీడిపి వైపు మొగ్గు చూపిస్తుంటే మరోవైపు ఈయన అవినీతి బాగోతం బయటపడి రాబోయే ఎన్నికల్లో ఘోర అపజయం చవిచూడడానికి సిద్ధంగా ఉండాలని అని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి సయ్యద్ కరిముల్లా గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో సైకో పాలన పోవాలంటే ముస్లిం మైనారిటీలు ఏకమై గట్టిగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పశ్చిమ నియోజకవర్గ మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ హబీబ్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలన సాగుతుంది. ఎందుకంటే ముస్లిం మైనారిటీలకు ఈ ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయింది. ఈ ప్రభుత్వ ఆరాచక పాలన అంతమొందించేందుకు ముస్లిం మైనారిటీలు రాబోయే 2024 ఎలక్షన్స్ లో సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇమ్రాన్ గారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు అందే మరెన్నో పథకాలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కింది పేద ముస్లింల సంక్షేమం కోసం ఉపయోగించే వక్ఫ్ ఆస్తులను వైసిపి నాయకులు తిమింగలాల లాగా మింగేస్తున్నారు అని తెలిపారు.

# రైతులకు నష్టపరిహారం తక్షణమే అందించాలి: ప్రత్తిపాటి



నాలుగు నెలల క్రితం కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని చంద్రబాబు నాయుడు పరిశీలనకు వస్తున్నారని తెలిసి హడావుడిగా పర్యటించిన మంత్రి విడదల రజని , పల్నాడు జిల్లా కలెక్టర్ ఇద్దరు ఇప్పటివరకు రైతులకు ఎటువంటి నష్టపరిహారం అందించలేదు. కనీసం పంట నష్టపరిహారా అంచనాలు కూడా తయారు చేయలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ నాలుగు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాలతో నాదెండ్ల లోని కౌలు రైతు 5 ఎకరాలలో రెండున్నర లక్షల రూపాయలు మొక్క జొన్నకు పెట్టుబడిగా పెట్టి తీవ్రంగా నష్టపోయారు. పంట పూర్తిగా నేలమట్టం అయింది. పంట నష్టపరిహార అంచనాలు తయారు చేయమన్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పంటకు ఎంత నష్టపరిహారం చెల్లిస్తాడో చెప్పలేదు. మళ్లీ ఇప్పుడు కురిసిన అకాల వర్షాలతో మొక్కజొన్నతో పాటు మిర్చి, పత్తి, తమలపాకు, అరటి తోటలు పూర్తిగా నాశనం అయ్యాయి. నాదెండ్ల మండలంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. వారందరికీ వెంటనే పంట నష్టపరిహార అంచనాలు తయారు చేసి పంట నష్టపరిహారం అందించ వలసిందిగా డిమాండ్ చేస్తూ నాదెండ్ల గ్రామంలో పంట నష్టపోయిన రైతుల పొలాల్ని ఆయన పరిశీలించారు. నవంబర్, డిసెంబర్ నెలలో కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని పరిశీలించడానికి నాడు చంద్రబాబునాయుడు గారు వస్తున్నారని తెలిసి అప్పటికప్పుడు హడావుడిగా పల్నాడు జిల్లా కలెక్టర్ తో పర్యటించిన చిలకలూరిపేట మంత్రి విడుదల రజిని రైతులకు పంట నష్టపరిహారం అందించకపోగా కనీసం ఇప్పటివరకు పంట నష్టపరిహార అంచనాలు కూడా తయారు చేయించలేదు. కేవలం ఆమె పర్యటనలు ఫోటోలకి ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి తప్ప క్షేత్రస్థాయిలో పని జరగడం లేదు.

# పిచ్చోడి చేతిలో రాయిలా జగన్ పాలన



ఉగాది పండుగ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియో జకవర్గంలోని 36వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ వందలాది నిరుపేద కుటుంబాలకు ఉగాదికి చంద్రన్న కానుకగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం మోహన కృష్ణ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదవాడికి పండుగను దూరం చేసిందని, పండుగ కానుకలు రద్దు చేయడం దుర్మార్గమన్నారు. టీడీపీ హయాంలో పండగ వస్తుందంటే ప్రతి పేద వాడు ఎంతో సంతోషం వ్యక్తం చేసేవాడని, కానీ జగన్ పాలనలో పండగకు వస్తుండాల్సి రావడం బాధాకరమన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి నిత్యావసరాలతో కూడిన కానుకలు ఏవిధంగా అందించడం జరిగిందో అదేవిధంగా మన్నవ మోహనకృష్ణ ట్రస్ట్ ద్వారా పేదలకు నిత్యావసరాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఒక్కఛాన్స్॥॥% ఒక్క ఛాన్స్.. అని ముఖ్యమంత్రి అయిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఒక్కఛాన్స్ వల్ల మన జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదు. పిచ్చోడి చేతిలో రాయిపెట్టినట్లు తయారైందని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



సత్తెనపల్లి నియోజకవర్గంలోని రాజుపాలెం మండలం దేవరంపాడు మరియు కోట నెమలిపురి , అంచులవారిపాలెం గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంటను , మొక్కజొన్న పంటను, గాలివానకు పడిపోయిన మామిడి తోటలను పరిశీలించిన మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ

## చెత్త పన్ను రద్దు చేయాలి



చెత్త పన్ను రద్దు చేయాలని ఈనెల 26వ తేదీ ఆదివారం గాంధీనగర్ ధర్నాచౌక్ లో మహా ధర్నాకు బోండా ఉమా పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 10 గంటలకు విజయవాడ గాంధీనగర్ అలంకార్ సెంటర్లో గల ధర్నా చౌక్ లో ఈ వైసిపి ప్రభుత్వం ప్రజలపై వేసిన చెత్త పన్నును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించబడును. కావున పార్టీ , అనుబంధ సంఘాల శ్రేణులు అందరూ మహా ధర్నా ప్రాధాన్యతను గుర్తించి పెద్ద సంఖ్యలో హాజరై మహాధర్నాను జయప్రదం చేయవలసినదిగా టీడిపి సెంట్రల్ నియోజకవర్గ కమిటీ కోరింది.

## రైతులకు డబ్బులు చెల్లించాలి

పామర్రు నియోజకవర్గం మొవ్వ మండలంలో మొవ్వ తాశీల్దార్ కార్యాలయం నందు రైతుల వద్ద ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మూడు నెలలు కావొస్తున్నా ఇంతవరకు వారి అకౌంట్లలో డబ్బులు పడకపోవడం ఏంటని పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా ప్రశ్నించారు. తెలుగుదేశం హయాంలో 48 గంటలల్లో రైతులకు డబ్బులు వచ్చేవని, మీరు ఇంతవరకు చెల్లించక పోగా ఆన్లైన్ చేయాలని ఒకసారి, ఆఫ్ లైన్ చేయాలని మరోసారి చెప్పి తప్పించుకోవడం రైతులని పిచ్చి వాళ్లను చేస్తున్నారని వెంటనే వారికి న్యాయం జరగాలని అన్నారు. అసలే అకాల వర్షం కారణంగా కౌలురైతులు పండించిన పంట నష్టపోయి వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతుల, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ తరపున ఆందోళన చేపడుతుందని వర్ల కుమార్ రాజా అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# దక్షిణ కోస్తా



జగన్ నాలుగేళ్ల పాలనలో పోలవరం నిర్మాణానికి ఎన్ని నిధులు ఖర్చుపెట్టి, ఎంత పనిచేయించాడో జగన్ చెప్పాలి. నిర్వాసితులకు ఎంతసొమ్మిచ్చి, ఎన్నికుటుంబాలను ఆదుకున్నాడు దేవుడికే తెలియాలి.

– గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే

## ప్రతి ఇంటికి టిడిపిని చేరువ చేయడమే లక్ష్యం

బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి గడపను ఆప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీ విధానాలు, బాపట్ల అభివృద్ధికి తన ఆలోచనలను ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట – నా బాట కార్యక్రమం చేపట్టినట్లు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ తెలియజేసారు. బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మీ మాట – నా బాట కార్యక్రమాన్ని పిట్లవానిపాలెం మండలం, అల్లూరి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి నరేంద్ర వర్మ ప్రారంభించారు. తదనంతరం దేవస్థానం వద్ద నుండి మంతెనవారిపాలెం, అలుమర్లపాలెం గ్రామం వరకు వరకు వందలాదిగా తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి భారీ ర్యాలీ గా తరలివెళ్లి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్ర భాగాన నిలిపిన నారా చంద్రబాబు నాయుడు విజన్, పరిపాలన దక్షత ను ప్రతి ఒక్కరికి చేరువ చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉదేశ్యమని ఆయన అన్నారు. బాపట్ల నియోజకవర్గంలో గత 8 సంవత్సరాలుగా మా వేగేశన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.

## ముత్తుముల సమక్షంలో టిడిపిలో చేరిన 20 కుటుంబాలు



ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కొమరోలు మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తాటిచర్ల పంచాయతీకి చెందిన వైసిపి వైస్ సర్పంచ్ తో సహా గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అశోక్ రెడ్డి గెలుపుకోసం పని చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ వీడి టీడీపీలో చేరిన వైస్ సర్పంచ్ పందిళ్ళ నాగేశ్వర రావు, శ్రీరాములు, రమణ, పుల్లయ్య, శివబాబు, జి. తిరుపతి, పందిళ్ళ వెంకటేశ్వర్లు, అశోక్, రమేష్, రంగస్వామి, వెంకట స్వామి, పుల్లయ్య, రాఘవేంద్ర, పెద్ద పుల్లయ్య, పిచ్చయ్య, హరి, వెంకటయ్య, చిన్న నాగ య్య, చిన్న బాలయ్య, చంద్రయ్య, పెద్ద బాలయ్య, వెంకటేశ్వర్లు, చిన్న పుల్లయ్య కిరణ్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, నాగేంద్ర, బాల ఈశ్వరయ్య, కాశీ ఈశ్వరయ్య, పెద్దన్న, వెంకటేశ్వర్లు, నారాయణ, నాగ వంశీ, బాషా, (వెంకటేశ్వర్లు) వెంకట రమణ మరియు మండల టీడీపీ నాయకులు బిజ్జం వెంకట రామిరెడ్డి రెడ్డి, రవీంద్రా రెడ్డి, అనప వీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంపై జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే : దేవినేని ఉమ



శాసనసభలో, పార్లమెంట్లో నేడు పోలవరంపై చర్చజరిగిందని, ప్రాజెక్ట్ ఎత్తు45.72 మీటర్లు అయితే, ప్రస్తుతానికి41.15 మీటర్లకే పరిమితంచేశామని, నిర్వాసితులకు పరిహారం ఎంత ఇచ్చింది. ఇంకా ఎంతమందికి ఎంతఇవ్వాలనే వివరాలను కేంద్రజలవనరులశాఖ సహాయ మంత్రి లోక్ సభలో చెప్పారని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిట్టనిలువునా నిర్వాసితుల్ని గోదావరి నీళ్లలోముంచేసిందని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "జగన్ జమానాలో పోలవరం నిర్వాసితులు కొండలు, గుట్టల్లో బిక్కుబిక్కుమంటూ బతకా ల్సిన దుస్థితి వచ్చింది. ఐఐటీ హైదరాబాద్ విభాగం ఇచ్చిన నివేదికలో రూ.100కోట్ల నిర్వా సితుల సొమ్మును వైసీపీప్రజాప్రతినిధులు, కిందిస్థాయినేతలు కొట్టేశారని పేర్కొన్నారు. ఆ వ్యవహారంలో కొందరు తహసీల్దార్లు, వీఆర్వోలు జైలుకెళ్లారు. కానీ అధికారపార్టీనేతలు మాత్రం ఇప్పటికీ దర్జాగా బయటతిరుగుతున్నారు. అసెంబ్లీలో జగన్ మాట్లాడుతూ, తనతండ్రి ప్రాజెక్ట్ కు శంఖుస్థాపనచేశాడని నిస్సిగ్గుగా అబద్ధం చెప్పాడు. మహానుభావుడు స్వర్గీయ అంజయ్యగారు 1981లో ప్రాజెక్ట్ నిర్మాణానికి శంఖుస్థాపనచేశారు. ఆయనచేసిన పనిని తన తండ్రి చేశాడని చెప్పుకోవడానికి నిజంగా జగన్ సిగ్గుపడాలన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే ప్రాజెక్ట్ నిర్మాణానికి అడుగులుపడ్డాయి. సుజలగోదావరి ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణా నికి సంబంధించి కార్యాలయాలు ఏర్పాటుచేసి, సర్వేలు చేయించి, ప్రాజెక్ట్ లెఫ్ట్ ,రైట్ కెనాల్ ల నిర్మాణ అంచనాలు తయారుచేయించారు. మహానుభావుడు కే.ఎల్.రావు, రామ్మూర్తి వంటి వారు స్వాతంత్ర్యం రాకముందే ప్రాజెక్ట్ నిర్మాణంపై అంచనాలు సిద్ధంచేశారు. ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతాన్ని బ్రిటీష్ వారి హయాంలోనే గుర్తించారు. ఇన్నిజరిగితే, జగన్ సిగ్గు, శరంలేకుండా మాఅయ్య మొదలెట్టాడు...నేను పూర్తిచేస్తాను అంటున్నాడని ఆయన దుయ్యబట్టారు.



## ఎమ్మెల్సీగా పంచుమర్తి అనురాధ విజయం టిడిపి శ్రేణుల్లో హర్షం

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ విజయం పట్ల టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. బుక్కరాయ సముద్రం మండలం, జన చైతన్య నగర్ కాలనీ యందు జిల్లా తెలుగు దేశం పార్టీ నాయకులు పి.తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ గా అనురాధ గెలవడం సైకో ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఓడి పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలం మైనార్టీ అధ్యక్షుడు టోపి బాష, ఉపాధ్యక్షుడు సిలార్ బాష, టి.యన్. టి.యూ.సి.నాయకులు ఖాదర్ వలి, మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, అంచల ఖాసీంవలి, బీసీ నాయకులు దూదేకుల మహబూబ్ బాష, తెలుగు యువత పూలు మాబు, అంచల మాబు, చాపల మాబు, షేక్ రసూల్, సంచుల బాష, సూరి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పంచమర్తి అనురాధ అపూర్వ విజయం సాధించిన సందర్భంగా కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో, కందుకూరు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు దెబ్బకు షాక్‌లో వైసిపి అధిష్టానం



రాష్ట్ర రాజకీయాలను ఎమ్మెల్సీ ఎన్నికలు మళ్ళీ ఓ కుదుపు కుదిపేశాయి. వైసీపీ లో అంతా సవ్యంగా లేదని, లోలోపల ఏదో జరుగుతోందన్న అను మానాలు బలపడ్డాయి. ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ పంచుమర్తి అనూరాధ గెలుపొందారని తెలుగుదేశం తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు, షేక్ ముక్తార్ పట్టణ అధ్యక్షుడు అన్నారు. ఇది ఒక రకంగా వైసీపీకి బిగ్ షాక్. ఏడు స్థానాల్లో గెలుపు తమదే అన్న ధీమాతో అధికారంలో ఉన్న వైసీపీ భావించింది. ఏడు స్థానాల్లో తన అభ్యర్థులను బరిలోకి దించింది. టీడీపీ మాత్రం ఒక్క అభ్యర్థినే బరిలో నిలిపింది. ఈ ఉదయం ఓటింగ్ అనంతరం, సాయంత్రం కౌంటింగ్ ప్రారంభమైంది. సాయంత్రం వచ్చిన ఫలితాల్లో అనూహ్యంగా టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పంచుమర్తి అనూరాధ విజయం సాధించడం. వైసీపీకి ఝలక్ ఇచ్చినట్లయింది. ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆమె 23 ఓట్లు సాధించారు దీనికి సందర్భంగా వెంకటగిరి నియోజవర్గం రాపూర్ పట్టణంలో వెంకటగిరి ఇంచార్జ్ శ్రీ కురుగొండ్ల రామ కృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షులు ముక్తార్ ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి, కార్యకర్తలతో స్వీట్స్ పంచుకున్నారు సంబరాలు జరుపుకున్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



వడగండ్ల వర్షంతో వేల ఎకరాల్లో పంట దెబ్బతింది. రైతులు రోడ్డున పడినా మంత్రులు, ఎమ్మెల్యేలు కన్నెత్తి చూడటం లేదు. మంత్రులు, ఎమ్మెల్యేలు గాడిదలు కాస్తున్నారా..?

- కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి

# టిడిపిలోకి వైసిపి నాయకుడి చేరిక



మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లినందు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ లో చేరిన చెంద్రాయుడిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించి తెలుగుదేశం పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో కార్యకర్తలతో కలిసి మమేకం కావాలని ఇతని చేరికతో పార్టీ మండలంలో మరింత బలోపేతం అవుతుందని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్వే వెంకటేష్ పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయినారని చంద్రబాబు నాయుడు కష్టాన్ని గుర్తించి వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అఖండ మెజారిటీ ఇచ్చి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు మొన్న ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిచారని కార్యకర్తల సంబరపడుతున్నారని దీని వెనక ఉన్న విజయ రహస్యం చంద్రబాబు నాయుడు కృషి అని చెప్పారు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జిలతో ప్రతిరోజు క్లస్టర్ ఇంచార్జిలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించడం ద్వారా కార్యకర్తలను కార్యోన్ముఖులను చేశారని ఎన్నికల రోజు కూడా తెల్లవారి ఐదు గంటలకే ఫోన్లు చేసి నిద్ర లేపి బూతులకు పంపించడం జరిగిందని ఆయన పట్టుదల కృషి ఫలితమే ఎమ్మెల్సీ ఎన్నికల విజయ రహస్యం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు మేస రామకృష్ణ, రాజంపేట పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ రాజన్న మాజీ సర్పంచ్ రమణ, రెడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం: సవితమ్మ



పెనుకొండ పట్టణ కార్యాలయం నందు టీడీపీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం సవితమ్మ, టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ మధ్యాహ్నం యువగళం పాదయాత్ర మన నియోజకవర్గంలోని గోరంట్ల మండలం లోని గౌనివారిపల్లి గ్రామం వద్ద ప్రవేశిస్తున్న సందర్భంగా గ్రామాల్లో టీడీపీ నాయకులను,కార్యకర్తలను ,మహిళలను ప్రజలను పెద్దఎత్తున తరలించి పాల్గొని విజయవంతం చేయాలని పాదయాత్ర లో పాల్గొని నారా లోకేష్ బాబుకి మద్దతుగా ఉండాలని తెలియచేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ , సీనియర్ టీడీపీ నాయకులు కార్యకర్తలు యువగళం పాదయాత్ర పోస్టర్లు విడుదల చేశారు.

# లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి



పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, పాలసముద్రం గ్రామములో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంబంధించిన స్థలాన్ని, చదును చేస్తుండగా పరిశీలించారు. అనంతరం యువగళం పాదయాత్ర జయప్రదం చేయాలని వడిగేపల్లి గ్రామ పంచాయతీ నాయకులతో సమావేశం నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బి కే పార్థసారథి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే గ్రామానికి చెందిన గొల్ల వెంకటేష్ తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమందేపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు.

# పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో ధర్మవరంలో ఎగిరేది తెలుగుదేశం జెండానే



కొంతమంది బిజెపి నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్‌పై బిజెపి నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం రాజకీయంపై అవగాహన లేని వారితో మాట్లాడించడం చూస్తుంటే వారి దిగజారుడుతనం ఎంత మేరకు ఉందనేది ఇట్టే అర్థమవుతుందని తెదేపా నాయకులు అన్నారు. గత నాలుగు సంవత్సరములుగా పరిటాలశ్రీరామ్ నాయకత్వంలో ధర్మవరంలో వైఎస్ఆర్సిపిపై పోరాటం చేస్తున్నది ఎవరనేది నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిన విషయమే అని మరి బీజేపీ తరపున మీరు పోరాడి ఉంటే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి తరపున పోటీ చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి రాఘవేంద్రని ఎందుకు గెలిపించలేకపోయారో బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రశ్నించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా పేద కుటుంబాలకు ముందస్తు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమము కమలాపురం పట్టణంలోని జీడీ కాలనీ12 వ వార్డు, 13 వ వార్డు పరిధిలో 175 మంది పేదలకు జమాతే హింద్ ఆల్ ఇండియా ఆదర్యంలో ఖురాన్ , నిత్యావసర సరుకులతో కూడిన రంజాన్ తోఫా పంపిణీ చేసినట్లు కడప జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ భాష తెలిపారు. 12 వార్డు కౌన్సిలర్ బాబుల్ , తెదేపా నాయకులు, పాల్గొని పంపిణీచేశారు.

## ఎమ్మెల్సీ ఓటర్లకు కృతజ్ఞతలు

ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జి గౌరవనీయులైన పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపులో భాగమైన 20 వ వార్డు ఎమ్మెల్సీ ఓటరు మహాశయులను అందరినీ (210) ప్రత్యక్షంగా కలసి వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి పరిషే సుధాకర్, మారుతి హెూటల్ స్వామి,యూనిట్ ఇంచార్జి తోగట అనిల్, పుట్టపర్తి నారాయణా స్వామి, నాగేంద్ర, వీరయ్య , చారుగుండ్ల గంగాధర పాల్గొన్నారు.

## అవినీతికి అడ్డాగా రెవెన్యూ కార్యాలయాలు!

**చర్యలు తీసుకోవాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్**

చిత్తూరు జిల్లాలోని అన్ని మండల రెవిన్యూ కార్యాలయాలు పూర్తిగా అవినీతికి అడ్డాగా తయారైపోయ్యాయి. డబ్బులు లేకుండా ఏపని జరగడం లేదు. వీఆర్వోలు నుండి ఉన్నతాధికారి వరకు లంచాల మత్తులో ప్రజలను వేధిస్తున్నారు. ఇటీవల జరిగిన ఏసీబి దాడుల్లో పలువురు రెవిన్యూ అధికారులు పట్టుబడటం చూస్తే పరిస్థితికి అద్దం పడుతుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పరిపాలనకి గుండెకాయ లాంటి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సి సెక్షన్‌తో పాటు ఇతర సెక్షన్లలో అవినీతి తిమింగళాలు రాజ్యమేలుతున్నాయి. పెట్రోల్‌బంకులు లైసెన్సులు, గ్యాస్ ఏజెన్సీ లైసెన్సులు, కులధృవీకరణ పత్రాలు ఇలా ఏ ఫైల్ అయినా ముందుకు కదలాలంటే కింద స్థాయి నుంచి చేతులు తడపాల్సి రావడం బాధాకరమన్నారు. ఈ అవినీతి తిమింగళాల వలన సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న టోల్‌ఫ్రీ నెంబర్లు ఉన్నప్పటికీ వాటికి స్పందించే నాధుడే లేడు. అవినీతిలో కూరుకుపోతున్న అధికారుల జాబితా రోజు రోజుకు పెరిగిపోతుంది. మండల కార్యాలయాలు అంటేనే ప్రజల హడలిపోతున్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



మహిళలపై హత్యాయత్నం చేసిన తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెడపర్తి గ్రామ సర్పంచ్ కాంతమ్మ, వైసిపి నాయకుడు పడాలవెంకటరెడ్డిలు ఉల్టా బాధిత మహిళలపైనే కేసులు పెట్టడం రాజారెడ్డి రాజ్యాంగానికి పరాకాష్ఠ.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# ప్రజలకు అండగా ఉండాలి: చంద్రబాబు





తెలుగువారి పండుగ ఉగాదిను చంద్రబాబు పార్టీ నేతలతో కార్యాలయంలో జరుపుకున్నారు. ఈ సంవత్సరం టిడిపికి మంచి రోజులు రాబోతున్నాయని నేతలంతా ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఆయన ఉగాది పర్వదినాన మాట్లాడుతూ "తెలుగుప్రజలందరికీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు. ఉగాది పండుగతో తెలుగువారికి నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉభయతెలుగురాష్ట్రాల్లోని తెలుగువారితోపాటు, ప్రపంచంలోని తెలుగువారందరికీ నా హృదయపూర్వక ఉగాదిశుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఆరు రుచుల సమ్మిళి తమైన ఉగాదిపచ్చడి ద్వారా నూతన తెలుగుసంవత్సరాన్ని ప్రారంభస్తాము. కష్టాలు,సుఖాలు, ఇబ్బందులు, బాధలు అన్నీ జీవితంలో ఉంటాయి. వాటన్నింటి కలబోతల రూపమే జీవితంలో మనకు ఎదురయ్యే సంఘటనలు...అనుభవాలు అని చెప్పేందుకే ఆరు రుచులతో ఉగాది పచ్చడి చేస్తారు. రాబోయేరోజులు ఎలాఉండబోతున్నాయో ప్రజలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీర్పుద్వారా ముందేచెప్పారు. ప్రజలిచ్చిన తీర్పు మామూలు తీర్పుకాదు. ఎన్నిసమస్యలు సృష్టించినా, భయపెట్టినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు తిరుగుబాటుచేశారు. ప్రజాపాలనలో ప్రజాభిప్రాయం ప్రకారం నడుచుకోవాల్సిన వారు నియంత్రత్వ పాలన సాగిస్తున్నారు. భాధ్యతతో ప్రవర్తించకుండా, బరితెగించి వ్యవహరిస్తున్నారు. ఇక అలాంటి వారి ఆటలు సాగవని ప్రజలు చాటిచెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు, దేశవ్యాప్తంగా బాగా వర్షాలుపడి, రైతుల ఆదాయం పెరిగి, కుటుంబాలతో వారు సంతోషంగా, సుఖంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వపన్నులభారం, పెరిగినధరలతో ప్రజలు ఇప్పటికే కష్టాలుపడుతున్నారు.

పంచాంగంలో మరలా ఈ సంవత్సరంకూడా ధరలు పెరుగుతాయని చెప్పారు. దీనిపై మనం పాలకుల్ని నిలదీయాలి, ప్రజలకు అండగాఉండాలి. పంచాంగం అనేది శాస్త్రోక్తంగా జరిపేప్రక్రియ. దాన్నిమనం నమ్మాల్సిందే. తెలుగుజాతి అనేకరంగాల్లో ఉన్నతస్థానాల్లో ఉంది. ప్రపంచంలో ఏదేశానికి వెళ్లినా తెలుగువారు బ్రహ్మాండంగా రాణిస్తున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను." బ్రహ్మశ్రీ పులుపుల వెంకటఫణికుమార్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా పార్టీనేతలతో కలిసి చంద్రబాబు నాయుడు ఉగాది పచ్చడి తీసుకున్నారు. పంచాంగ పఠనం చేసిన వెంకట ఫని కుమార్ తెలుగు దేశం పార్టీకి రానున్న రోజుల్లో శుభం జరగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాంగ పఠనం చేసిన పులపుల వెంకటఫణికుమార్ శర్మను, ఇతర పండితులను చంద్రబాబు సత్కరించారు.

## లోకేష్‌ని కలిసిన మాజీ మంత్రి పల్లె కుటుంబసభ్యులు



యువగళం పాదయాత్రలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని ఒడిసి మండలం చేరుకొని, ఉగాది సందర్భంగా బస చేస్తున్న ప్రాంతంలో నారా లోకేష్‌ని మాజీ మంత్రి మరియు పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి డా. పల్లె రఘునాథ రెడ్డి , అయన తనయుడు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె కిషోర్ రెడ్డి, కోడలు పల్లె సింధూర మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయనను శాలువాతో సత్కరించి, భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్యసాయి బాబా వారి చిత్రపటం అందించారు. ఈ సందర్భంగా వీరి భేటీలో పలు వ్యక్తిగత అంశాలతో పాటుగా రాజకీయ అంశాలు చర్చించారు.

## 24న టిడిపి జోన్-3 సమావేశం

తెలుగుదేశం పార్టీ జోన్-3 సమావేశం ఈ నెల 24న మంగళగిరి హైవే పక్కన ఉన్న సీకె కన్వెన్షన్ హాల్ నందు జరగనుంది. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారు. టీడీపీ జోన్-3 (విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు, నరసరావుపేట,బాపట్ల పార్లమెంట్లు) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సమావేశం జరుగును. ఆయా నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు తప్పనిసరిగా ఈ సమావేశంలో పాల్గొనవల్సిందిగా టిడిపి కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. ఈ సమావేశానికి వచ్చేటప్పుడు తప్పకుండా ఐడి కార్డు తీసుకురావాలని వారు తెలిపారు.

# టిడిపిలో చేరిన 20కుటుంబాలు






ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కొమరోలు మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తాటిచర్ల పంచాయతీకి చెందిన వైసిపి వైస్ సర్పంచ్‌తో సహా గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అశోక్ రెడ్డి గెలుపుకోసం పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వీడి టీడీపీలో చేరిన వైస్ సర్పంచ్ పందిళ్ళ నాగేశ్వర రావు, శ్రీరాములు, రమణ, పుల్లయ్య, శివబాబు, జి. తిరుపతి, పందిళ్ళ వెంకటేశ్వర్లు, అశోక్, రమేష్, రంగస్వామి, వెంకటస్వామి, పుల్లయ్య, రాఘవేంద్ర, పెద్ద పుల్లయ్య పిచ్చయ్య, హరి, వెంకటయ్య, చిన్న నాగయ్య, చిన్న బాలయ్య, చంద్రయ్య పెద్ద బాలయ్య, వెంకటేశ్వర్లు, చిన్న పుల్లయ్య, కిరణ్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, నాగేంద్ర, బాల ఈశ్వరయ్య, కాశీ ఈశ్వరయ్య, పెద్దన్న వెంకటేశ్వర్లు, నారాయణ, నాగ వంశీ, బాషా, (వెంకటేశ్వర్లు) వెంకట రమణ మరియు మండల టీడీపీ నాయకులు బిజ్జం వెంకట రామిరెడ్డి రెడ్డి, రవీంద్రా రెడ్డి, అవప వీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామవరంలో....

జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గంలో రామవరంలో అనేక మంది టిడిపిలో చేరారు. వైసిపి విధివిధానాలు నచ్చక పార్టీ మారుతున్నట్లు వారు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపునకు తీవ్ర కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగ్గంపేటలో జ్యోతుల నెహ్రు ఎమ్మెల్యేగా, రాష్ట్రంలో చంద్రబాబు సీఎం తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26వ తేదీ నుండి మాజీ ఎమ్మెల్యే పాదయాత్ర

ప్రకాశం జిల్లా మార్కాపురం టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ నుండి వచ్చే నెల 13వ తేదీ వరకు నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలియజేశారు. 26వ తేదీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్ర అన్నారు.



# సంపాదకీయం




## రబీలోనైనా అన్నదాత ఇక్కట్లు తీరేనా

అన్నం పెట్టే అన్నదాత కష్టాలు తీర్చే వారే కనిపించడం లేదు. చీడపీడల నుంచి పంటను కాపాడుకుంటూ వరి సాగు చేయడం కంటే దానిని అమ్ముకోవడం రైతులకు ప్రస్తుతం పెద్ద గండంగా మారింది. ఈ సీజన్లో కూడా ధాన్యం సేకరణకు గత ఖరీఫ్ సీజన్ నిబంధనలే వైసిపి సర్కార్ అమలు చేయనున్న దన్న విషయం తెలుసుకొని రైతులు ఆందోళన పడుతున్నారు. ఖరీఫ్ సీజన్లో అంతజేస్తాం ఇంత చేస్తామని ప్రగల్భాలు పలికిన పౌరసరఫరాల సంస్థ ధాన్యం సేకరణలో పూర్తిగా చేతులెత్తేసింది. లక్ష్యం నెరవేరకుండానే సేకరణను నిలిపివేసింది. అంతేకాదు కొనుగోలు చేసిన వరకు కూడా రైతులకు నరకం చూపించింది. వేరే వేరే సాకులతో ధరలను తగ్గించి రైతుల్లో నైరాస్యం పెంచింది. అలాగే రైతు భరోసా కేంద్రాలు తగినన్ని ఏర్పాటు చేయకుండా రైతులను ప్రభుత్వం అనేక విధాలుగా హింసించింది. ఎక్కడ ఎక్కడో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు ధాన్యం తరలించేందుకయ్యే రవాణా ఖర్చులను భరించలేక కల్లాల వద్దనే దళారులకు ధాన్యం అమ్ముకొని రైతులు బాగా నష్టపోయారు. ఈ కారణాలే రబీలో కూడా రైతుల్లో టెన్షన్ పెరగడానికి కారణంగా చెప్పాలి. అసలు ఖరీఫ్ సీజన్ లో ధాన్యం సేకరణ లక్ష్యం నిర్ణయించుకోవడంలోనే ప్రభుత్వ సంస్థ పిల్లి మొగ్గలు వేసింది. ముందుగా ప్రకటించిన లక్ష్యం మేరకు కొనుగోలు ధాన్యం చేయలేక రైతులను ఇక్కట్లకు గురి చేసింది. ఖరీఫ్ సీజన్లో 77.47 లక్షల టన్నుల దిగుబడి రాగా 37 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వైసిపి ప్రభుత్వం, పౌరసరఫరాల సంస్థ ఆర్భాటంగా ప్రకటించారు. కానీ కొనుగోలులో 33.47 లక్షల టన్నులకే పరిమితమైంది. తర్వాత దీనిపై వివరణ ఇచ్చే నాధుడే కరువయ్యారు. మిగతా ధాన్యంలో రైతులు కొంత మిల్లర్లకు అమ్ముకొని, మరికొంత ఇంటి అవసరాల కోసం అట్టి పెట్టుకోగా ఇంకా దాదాపు 10 లక్షల టన్నుల ధాన్యం రైతుల వద్ద మూలుగుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఖరీఫ్ లో ఆర్బికేల ద్వారా ధాన్యం అమ్ముకోవడానికి రైతులు పడ్డ అవస్థలు అన్నీ ఇన్నీ కావు. తూకంలో తేడాలతో రైతులు రూ.300లు నష్టపోయారు. సర్కారు రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సొమ్ములు సకాలంలో చెల్లించలేకపోయింది. ఖరీఫ్ కు సంబంధించి ఇంకా రూ.205 కోట్ల రూపాయలు బకాయి ఉన్నట్టు సంబంధిత శాఖ మంత్రి అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. హమాలీల కూలీలు ఇప్పుడిప్పుడే ఇస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. రబీలో 16.32 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. సుమారు 40 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి కానున్నదని అంచనా. ప్రస్తుతం పంట కోత దశకు వచ్చింది. నెలాఖరుకు కోతలు ముమ్మరమవుతాయి. అయితే ధాన్యం సేకరణ లక్ష్యాన్ని ప్రభుత్వం ఇంతవరకు నిర్దేశించకొలేకపోవడం రైతుల పట్ల వైసీపీ సర్కార్ నిర్లక్ష్యానికి ప్రతీకగా చెప్పుకోవాలి. మొదటి వారంలో ధాన్యం సేకరణ ప్రారంభిస్తామని మంత్రి చెప్తున్నారు కానీ. అందరూ తగ్గ ఏర్పాట్లు చేయాలి కదా. గత ఏడాది కూడా ప్రభుత్వం ఇలానే ఇలానే చెప్పి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు లోనే బోలెడు జాప్యం చేసింది. ధాన్యం కొనుగోలు విధానాలపై రైతులు గగ్గోలు పెట్టినా ఆలకించిన నాధుడే లేకుండా పోయారు. ఈసారైనా అటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం రైతులకు ఎంత మేర న్యాయం చేస్తుందనేది ప్రశ్నార్థకంగానే ఉంది. వైసీపీ సర్కారు కు మాటలు ఎక్కువ చేతలు తక్కువ. అన్నదాతను ఇబ్బందులు పెడితే మనిషికి ఐదేళ్లు నోట్లో వెళ్ళావన్న సంగతి సర్కార్ గమనిస్తే మంచిది.

# మంది సొమ్ముతో దేశంలో శ్రీమంత సీయం సుద్దులు

ఆ మధ్య దేశంలో వున్న 30 మంది ముఖ్యమంత్రులలోఏపీ సియం జగన్ రెడ్డి మహా శ్రీ మంత ముఖ్యమంత్రిగా నిలిచినట్లు ప్రముఖ వెబ్ పత్రిక ది ప్రింట్ వెల్లడించింది. అన్ని రాష్ట్రాల సియం ల గత ఎన్నికల అఫిడవిట్ లను సేకరించి వారి ఆస్తులు వెల్లడించింది.దేశంలో అత్యంత ధనవంతుడిగా ఏపీ సియం రూ 373.8 కోట్ల తో మొదటి స్థానంలో వున్నట్లు ప్రముఖ పత్రిక వెలువరించింది.రాష్ట్రప్రయోజనాలు కాపాడాల్సిన ముఖ్యమంత్రి ఎల్లలెరుగని అవినీతికి పాల్పడి జన ఖజానాకు చేరాల్సిన సమస్తాన్నితనయుడు జగన్ ఖజానాకు తరలించారు తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి.దేశంలో అందరి ముఖ్యమంత్రుల ఆస్తుల విలువ కలిపినా ఏపీ సియం జగన్ రెడ్డి ఆస్తుల విలువతో సమానం అని చెప్పాలి. దేశంలో మంది సొమ్ముతో మహా శ్రీమంతుడు గా వెలిగిపోతున్న జగన్ రెడ్డి. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రప్రయోజనాలు నేల కూల్చిన శిథిలాల మీదనే తన జగన్మోహన్ రెడ్డి వ్యాపార సామ్రాజ్యం మర్రిచెట్టులా విస్తరించింది. రాజ్యాంగ యాత్రాంగాన్నితన దోపిడీకి సాధనంగా మార్చి వారికి సలహాదారులను జతచేసి ఎదురుదాడి వ్యూహంతో.విపక్షాల గొంతు నొక్కి ప్యాక్షనిజం నైజంతో జగన్ బొక్కింది ఏంతో ఏ ఆర్థిక గణాంకుడు లెక్క తేల్చగలరు. జగన్ రెడ్డి ఇంత దోపిడీకి పాల్పడి ఉంటే మరో ప్రజాస్వామ్య దేశాల్లో అయితే జగన్ బతుకు శంకరగిరి మాన్యాలు పట్టి ఉండేది. అటువంటి జగన్ రెడ్డి నేడు చంద్రబాబు అవినీతికి పాల్పడినట్లు అసెంబ్లీలో వీరంగాలు వెయ్యడం సిగ్గు చేటు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు హయాంలో 6 లక్షల కోట్లు అవినీత జరిగిందని పుస్తకాలు వేసి ప్రచారం చేశారు.నాలుగేళ్లుగా అధికారంలో వుండి ఏం చేశారు.మరో ఆరు నెలల్లో మీ ప్రభుత్వానికి నూకలు చెల్ల బోతున్న సమయంలో స్కిల్ డెవలప్మెంట్ పేరుతో ఏకంగా రూ.371 కోట్లు అవినీతి జరిగిందని నీతులు చెబుతున్నారు.మీరు .ఎన్ని అబద్ధాలు చెప్పినా.ఎన్ని కుప్పి గంతులు వేసినా ప్రజలు ఇంకా నమ్మే పరిస్థితి లేదు. ఇప్పటికే మీ అబద్ధాల కోటలు కూలడం మొదలు అయింది. నేరగాళ్లకు దేవుడు మొట్టికాయలు వేస్తాడు అంటు చాపిస్తున్నారు.కానీ మిమ్మల్ని మించిన ఆర్థిక నేరగాళ్లు ప్రపంచంలో ఉన్నారా? 16 చార్జి షీట్లు వున్న వ్యక్తి నేరగాడా? ఎటువంటి అవినీతి ఆరోపణ లేకుండా ఒక్క చార్జి షీటు కూడా లేని వ్యక్తి నేరగాడా? 16 నెలలు జైలు జీవితం గడిపి. బెయిల్ పై బయట వున్న వ్యక్తి నేరగాడా? ఒక్క కేసు లేకుండా. ఏనాడు జైలు కి వెళ్ళని వ్యక్తి నేరగాడా ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. మంది సొమ్ముతో మహా వ్యాపార సామ్రాజ్యాలు నిర్మించుకున్న జగన్ రెడ్డి గత ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంట్ స్కాం జరిగిందంటూ అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పడానికి ఆప సోపాలు పడ్డారు.నిరుద్యోగుల పేరిట జరిగిన అతిపెద్ద స్కాం అని.ఇది రాష్ట్ర చరిత్రలోనే కాదు దేశ చరిత్రలోనే నిరుద్యోగులు.విద్యార్థుల పేరిట జరిగిన అతిపెద్ద స్కాం అని ఇష్టాను సారం బరితెగించి అబద్ధాలు చెప్పారు అసెంబ్లీలో .దోపిడీ - బాబుకి తెలిసిన స్కిల్.స్కిల్లింగ్ ద్వారా నిజంగా పిల్లల స్కిల్స్ అభివృద్ధి చేసి తద్వారా ఉద్యోగాలలో వాళ్లకు వచ్చే అవకాశాలను మెరుగుపర్చాలని ఏ ప్రభుత్వమైనా ఆలోచన చేయాలి. కానీ ఆ స్కిల్లింగ్ పేరుతో ఏకంగా డబ్బులు దోచేయడం అన్నది. నిజంగా చంద్రబాబునాయుడు గారికే మాత్రమే తెలిసిన గొప్ప స్కిల్ అన్నారు. పద్ధతి ప్రకారం రూ.371 కోట్ల దోపిడీ చేశారని.చంద్రబాబు ఒక వ్యూహం ప్రకారం ముఠాగా ఏర్పడి యూత్కు శిక్షణ పేరుతో ఈ డబ్బంతా దోచేయడం బాధాకరం అని. ఈ డబ్బు దోచేయడానికి చంద్రబాబు విజన్ ఏంటో బాగా కనిపిస్తోందని. చేయని స్కిల్ డెవలప్మెంట్ ఎలా చూపించాలి ? దోచేసిన డబ్బును ఎలా జేబులోకి తెచ్చుకోవాలి ? చట్టానికి దొరక్కుండా ఏయే ఫైల్స్ను ముందుగానే మాయం చేయాలి ? దర్యాప్తు జరిగితే తప్పించుకోవడానికి ఏం చేయాలి ? అసలు విచారణ జరగకుండా ఏం చేయాలి ? ఇవన్నీ కూడా ముందుగానే ఊహించుకుని ఈవిజన్ రూపకల్పన చేశారని అసెంబ్లీలో మాట్లాడారు.స్కిల్ డెవలప్ మెంట్ పై నాలుగేళ్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నాలుగేళ్లుగా మీరు చేసిన దర్యాప్తు ఏమిటి?నిధులు ఏ పెద్దల ఖాతాలోకి వెళ్ళాయో డీటైల్స్ ఎందుకు రిలీజ్ చెయ్యరు? ఎదో కంపెనీలో అక్రమాలు జరిగితే రాష్ట ప్రభుత్వానికి ఎమిటి సంభందం?సీమెన్స్ కంపెనీ ప్రతినిధుల్నివిచారణకు ఎందుకు పిలవరు?సీమెన్స్ కంపెనీ తప్పు చెయ్యకుండా చంద్రబాబు మాత్రమే తప్పు చేశారు అని ఎలా చెబుతారు? ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి భారం నుండి తప్పించుకోవడానికి స్కిల్ డెవలప్ మెంట్ లో ఏదో జరిగింది అంటూ జరిగిందంటూ అసెంబ్లీలో చంద్రబాబు పై అసత్యాలతో చిందులు వెయ్యడం సిగ్గు చేటు. తన తండ్రి ముఖ్యమంత్రి కాకముందు అప్పులు కారణంగా ఇల్లు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉందని మొరపెట్టుకున్న కుటుంభం కర్ణాటకలో 22.5మెగావాట్ల చిన్న సెకండ్ హ్యా%శీ%డ్ విద్యుత్తు ప్లాంట్ నడుపుకొంటున్న జగన్ రెడ్డి కి ఐదేళ్లలో ఇన్ని వేల కోట్ల ఆస్తులు.ఇన్ని కంపెనీలు స్థాపించడం ఎలా సాధ్యమైందో ప్రజలకు చెప్పాలి. భారతదేశంలో వ్యాపార దిగ్గజాలు అయిన టాటాలు.బిర్లాలు.అంబానీలు దశాబ్దాలుగా కష్టపడి సంపాదించారు. కానీ ఐదేళ్ల వ్యవధిలో ఇన్ని వేల కోట్ల ఆస్తులు ఎలా కూడబెట్టారో.ఆ విజయ రహస్యం ఏమిటో జగన్ రెడ్డి వెల్లడించాలి. దాదాపు 19 సంవత్సరాల క్రితం జగన్ ఆర్థిక పరిస్థితి ఏపాటిదో ప్రపంచం అంతా తెలుసు.2004లో వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే వరకు జగన్మోహన్ రెడ్డి సామాన్యుడు మాత్రమే.చేసిన వ్యాపారాలు కూడా పెద్దగా లేవు. బడా కాంట్రాక్ట్ కంపెనీల వద్ద చిన్న.చిన్న సబ్ కాంట్రాక్టులు చేసేవారు. ఆ సమయంలో తండ్రి రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.కర్ణాటకలో సండూర్ పవర్ కంపెనీ ఏర్పాటుకు జగన్కు అవకాశం లభించింది.అయితే చేతిలో చిల్లిగవ్వ లేదు దీంతో రాజశేఖర రెడ్డి నివాసం ఉన్న బంజారాహిల్స్ రోడ్ నంబర్%--%2 లోని ఇంటిని తాకట్టుపెట్టి కొని అప్పు ఇవ్వవలసిందిగా తెలిసిన వారి వద్దకు వెళ్లేవారు. తండ్రి చేతిలో అధికారం ఉండటంతో అప్పు చేసే అవసరమే లేకుండా కంపెనీల మీద కంపెనీలు ఏర్పాటు చేయడం ఎలాగో జగన్కు తెలిసిపోయింది.ఇంకేముంది జగన్మోహన్ రెడ్డి వ్యాపార సామ్రాజ్యం కొండలా పెరిగింది. ప్రపంచ చరిత్రలోనే మొదటిసారిగా దాదాపు రెండు వేల కోట్ల రూపాయల పెట్టుబడితో సొంత మీడియాను ఏర్పాటు చేసుకున్నారు. జగన్ సారథ్యంలో ప్రారంభమైన నీలి మీడియాలో ఆయన జేబు నుంచి ఎంత పెట్టుబడి పెట్టారో తెలియదు.తండ్రి చేతికి అధికారం రాగానే ఆయనలోని వ్యాపారవేత్త జడలు విప్పి నాట్యం చేసింది. 2004లో అధికారంలోకి వచ్చి ఉండకపోతే రాజశేఖర రెడ్డి దివాలా తీసి ఉండేవారన్న విషయం అందరికి తెలిసిందే. రాజశేఖర రెడ్డి ఐదేళ్ల పాలన పూర్తయ్యేసరికి జగన్మోహన్ రెడ్డి డజన్ల సంఖ్యలో షల్ కంపెనీలు ఏర్పాటుచేశారు. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో రాజప్రాసాదాలు నిర్మించుకున్నారు.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు సుఖ్ దేవ్, రాజ్ గురు, భగత్ సింగ్‌ల బలిదానాలను స్మరించుకుంటూ, వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలి. - దేవినేని ఉమామహేశ్వరరావు

# రైతాంగాన్ని ఆదుకోవాలి

## సీఎస్‌కు చంద్రబాబు లేఖ



రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని, కొన్ని చోట్ల ప్రాణనష్టం కూడా జరిగిందని లేఖలో పేర్కొన్నారు. అనేక జిల్లాల్లో వాణిజ్య పంటలతో పాటు ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, పశువుల కూడా చనిపోయాయన్నారు. జంగారెడ్డిగూడెంలోని తాడువాయి గ్రామానికి మెట్ల సంధ్య, కలిగిరి మండలం అనంతపురం గ్రామానికి చెందిన శ్రీవిద్య (38) భారీ వర్షాలకు, పిడుగుపాటుకు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. వర్షాల కారణంగా మిర్చి, మినుములు, జొన్నలు, అరటి, బొప్పాయి, మామిడి, టమాట, వరి తదితర పంటలు భారీగా దెబ్బతిన్నాయన్నారు . శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల్లో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోళ్ల జాప్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, పల్నాడు, ప్రకాశం, ఎన్టీఆర్, కర్నూలు, ఏలూరు, అనంతపురం, అల్లూరి సీతారామరాజు, కడప జిల్లాల్లో మిర్చి రైతులు నష్టపోయారని తెలియజేశారు. అకాల వర్షాల వల్ల తీవ్ర నష్టం ఉన్నా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే అభిప్రాయం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవడం చాలా ముఖ్యమన్నారు. వర్షాల కారణంగా మరణించిన బాధితుల కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా అందజేయాలన్నారు. హార్టికల్చర్, వాణిజ్య పంటల నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని, వర్షపు నీటిలో తడిసిన వరిధాన్యాన్ని కనీస మద్దతు ధర చెల్లించి తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. పంట రుణాల తక్షణ పునరుద్ధరణ చేపట్టాలన్నారు. బాధిత రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలన్నారు. వడగండ్ల వాన కారణంగా దెబ్బతిన్న ఆస్తికి పరిహారం చెల్లించాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

## నా రాజీనామా.. వైసీపీ మైండ్ గేమ్



నా రాజీనామా ఆమోదం అంటూ వైసీపీ ఆడే మైండ్ గేమ్ ఆడిందని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు ఆరోపించారు. తమ ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి నా రాజీనామాను ఆమోదించారనే ప్రచారాన్ని వైసీపీ చేసిందన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీలో ఓ ఎమ్మెల్యే ఓటు వేయలేకపోతున్నారనే ఫీలింగ్ కలిగించాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలా చేస్తే వైసీపీ అసంతృప్తులు వెనక్కు తగ్గుతారనేది వైసీపీ ఆలోచన అన్నారు. టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనూరాధ నామినేషన్ పత్రాలపై ప్రపోజల్ సంతకం నాదేనని స్పష్టం చేశారు. ఓటర్ల లిస్టు వచ్చాక రాజీనామా ఆమోదించడం అనేది సాంకేతికంగా కుదరదన్నారు. అలా చేస్తే వైసీపీ పెద్ద తప్పు చేసినట్టేనని అభిప్రాయపడ్డారు. రెండేళ్లల్లో రాజీనామా ఆమోదించకుండా కనీసం నన్ను పిలవకుండా ఇప్పుడు రాజీనామాను ఆమోదించడం సాంకేతికంగా కూడా కుదరదని స్పష్టం చేశారు. ఇదంతా వైసీపీ మైండ్ గేమ్ అన్నారు.

## లోకేశ్ యువగళం చరిత్రలో నిలిచిపోతుంది: బాబు రాజేంద్రప్రసాద్



యువనాయకుడు నారా లోకేశ్ చేసే "యువగళం" పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. అనంతపురం జిల్లా, కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. పెనమలూరు నియోజకవర్గ పరిస్థితుల పైన, కృష్ణాజిల్లా రాజకీయాల గురించి, అలాగే రాష్ట్రస్థాయిలో పంచాయతీరాజ్, సర్పంచుల, గ్రామీణ ప్రజల సమస్యలపైన, ఉద్యమాలను ఉధృతం చేసే కార్యాచరణ ప్రణాళిక గురించి సవివరంగా రాజేంద్రప్రసాద్ లోకేష్ బాబు గారితో చర్చించారు. ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ చేతకాని ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలను , పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను, ఉద్యోగాలు లేక యువత పడుతున్న కష్టాలను తెలుసుకుంటూ, వారికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నేను అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ , దిగ్విజయంగా పాదయాత్ర సాగుతోందని, అలాగే లోకేష్ బాబు చేసే యువ గళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అవ్వడానికి లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర మొదటి స్థానంలో ఉంటుందని ఆయన అన్నారు.

## పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప



శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్లలోకి ఈ నెల 26 వతేదీన తెలుగుదేశం పార్టీ జాతీయప్రదాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రవేశిస్తుండగా పాదయాత్ర ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్రిష్టప్ప ఆధ్వర్యంలో మహిళలకు ఏర్పాటు చేసిన చీరలను నిమ్మల స్వగృహం నందు సవితమ్మ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ జీవితమంతా తప్పుడు ప్రచారాలే

### కింజరాపు అచ్చెన్నాయుడు



జగన్ సొంత పత్రిక నిత్యం విషం చిమ్ముతూ వివరీత పోకడలకు పోతోందని టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శాసన సభలో లేని వ్యక్తులు ఉన్నట్టుగా జరగనిది జరిగినట్టుగా అసత్యాలు ప్రచురిస్తూ చట్ట సభల ప్రతిష్టను మంటగలుపుతోందని మండిపడ్డారు. ఫ్యాక్టరీల నుంచి వచ్చే కాలుష్యం కంటే తన సొంత మీడియా నుంచి వెలువడే కాలుష్యంతోనే ప్రజలకు ఎక్కువ ప్రమాదకర మారిందన్నారు. వైసీపీ స్థాపనతో రాజకీయాల్లో నైతిక విలువలు, తన పత్రిక స్థాపనతో పత్రికా విలువలు మంట కలిశాయన్నారు. దళిత ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామిపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేసి అసెంబ్లీ ప్రతిష్ట మంటగలపడమే కాక, సిగ్గులేకుండా తమపై టీడీపీ ఎమ్మెల్యేలు దాడి చేసి తప్పుడు ప్రచారం చేసి ప్రజల్లో అభాసు పాలయ్యారని దుయ్యబట్టారు. టీడీపీ ఎమ్మెల్యేలు స్పీకర్ పై దాడికి యత్నిస్తున్నారంటూ...19.03.2023 నాటి ఫోటోను నిన్న సాక్షి పత్రికలో ప్రచురించటం సిగ్గుమాలిన చర్య. ఇది పత్రికా విలువల్ని మంటగలపడమే. గతంలో పట్టాభి విషయంలో ఈనాడు పత్రికలో పొరపాటున పాత ఫోటో ప్రచురితమైతే నానా రాద్ధాంతం చేసిన సీఎం జగన్, వైసీపీ నేతలు దీనికి ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. రామోజీరావును మోకాళ్ల మీద కూర్చోబెట్టాలంటూ కారుకూతలు కూసిన మంత్రులు నేడు ఎందుకు నోరు మెదపటం లేదు? సాక్షిలో ప్రచురించిన తప్పుడు ఫోటోకు బాధ్యులెవరు? సీఎం జగన్ ? లేక ఆయన సతీమణి భారతిరెడ్డినా? ఎవర్ని మోకాళ్ల మీద కూర్చోబెట్టాలో వైసీపీ మంత్రులు చెప్పాలన్నారు. శాసనసభలోని ఘటనలపై మార్ఫింగ్ ఫోటోలతో తప్పుడు కథనాలు ప్రచారం చేస్తుంటే స్పీకర్ ఎందుకు స్పందించటం లేదు? భారతి రెడ్డిపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? చట్ట సభలను అగౌరవపరిచే వారిని వెనకేసువస్తారా? అని నిలదీశారు. సీఎం జగన్ ప్రత్యర్థి పార్టీల మీద దుమ్మెత్తి పొయ్యడానికి, అసత్యాలు,అర్ధసత్యాలు ప్రచారం చెయ్యడానికి, ప్రత్యర్థుల పరువు ప్రతిష్టలు దిగజార్చడానికి మీడియాని ఒక ముసుగుగా వాడుకొంటున్నారని మండిపడ్డారు. ఈ గ్లోబెల్ లో గోబెల్స్ ప్రచారం చేసే ఏకైక వార్తా పత్రిక సాక్షి. సాక్షి ప్రతికలో వచ్చే కమర్షియల్ యాడ్స్ తప్ప అందులో ఏమీ నిజం ఉండదు. సాక్షి ప్రతిరోజూ వార్తల కంటే అబద్ధాల్నే ఎక్కువ ప్రసారం చేస్తోంది. జగన్ తన స్వార్థం కోసం అసత్య ప్రచారాలతో రాష్ట్ర ప్రయోజనాలను, ప్రజల భవిష్యత్‌ను బలిపెడుతూ, వ్యక్తుల వ్యక్తిత్వాన్ని దిగజారుస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ ధోరణి అరికట్టకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే పెనుముప్పు ఏర్పడుతుందని ఆయన అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



దేశ వ్యాప్తంగా తీవ్రమైన శ్వాసకోస వ్యాధులున్న వారిని గుర్తించేందుకు పరీక్షలు పెంచాలి. ల్యాబ్ సౌకర్యాలను విస్తరింపజేయాలి. ఇన్‌ఫ్లూయింజా, కోవిడ్ కేసులను గుర్తించి శాంపిళ్లను జీనోమ్ సీక్వెన్సింగ్‌కు పంపే ఏర్పాట్లు చేయాలి.
- నరేంద్రమోదీ, భారతప్రధాని

# అమృతపాల్ సింగ్ అరెస్టు ?




పరారీలో ఉన్న ఖలిస్థాన్ అనుకూల నాయకుడు అమృతపాల్ సింగ్‌ను పంజాబ్ పోలీసులు అరెస్టు చేసి కోట్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వారిస్ పంజాబ్ దే న్యాయ సలహాదారు ఇమాన్ సింగ్ ఖరా పేర్కొన్నారు. అమృతపాల్ సింగ్ ఇంకా పరారీలో ఉన్నాడని, అతడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పంజాబ్ పోలీసులు ప్రకటించినప్పటికీ, షాకోట్ పోలీస్ స్టేషన్‌లో ఖలిస్థాన్ సానుభూతిపరుడిని అరెస్టు చేసినట్లు అడ్వకేట్ ఇమాన్ సింగ్ ఖరా చెప్పారు. పోలీసులు సింగ్‌ను 'బూటకపు ఎన్‌కౌంటర్'లో చంపాలను కుంటున్నారని న్యాయవాది ఆరోపించారు.

అమృతపాల్ సింగ్‌కు ప్రాణహాని ఉందని పేర్కొంటూ న్యాయవాది ఖరా పంజాబ్, హర్యానా హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. "ఈ రోజు నేను పంజాబ్, హర్యానా హైకోర్టులో క్రిమినల్ రిట్ పిటిషన్ (ఇమాన్ సింగ్ ఖరా వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్) దాఖలు చేశాను. ఇది హెబియస్ కార్పస్ రిట్ పిటిషన్' అని ఆయన తెలిపారు. న్యాయవాది ఖరా మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు, కోర్టు విధివిధానాలు లేకుండా పోలీసులు ఎవరినీ కొట్టలేరని అన్నారు. ఈ పిటిషన్ లో అమృతపాల్ సింగ్ ప్రాణాలకు ముప్పు ఉందని, షాకోట్ పోలీస్ స్టేషన్‌లో అతన్ని ఉంచారని మేము పంజాబ్, హర్యానా హైకోర్టును ఆశ్రయించామని ఆయన చెప్పారు. 24 గంటల్లో మేజిస్ట్రేట్ ముందు ఒక వ్యక్తిని హాజరుపరచడం పోలీసుల విధి అయినప్పటికీ, పోలీసులు అతణ్ణి హాజరుపరచలేదని న్యాయవాది ఆరోపించారు. అయితే వారిస్ పంజాబ్ డి చీఫ్ ఇంకా పరారీలో ఉన్నాడని, అతడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పంజాబ్ పోలీసులు తెలిపారు. పంజాబ్, హర్యానా కోరు జస్టిస్ ఎన్ఎస్ షెకావత్ దానిని విచారించారు. ఈ అంశంపై 1.30 గంటలపాటు చర్చ జరిగింది, 'ఇరువైపుల వాదనలు విన్న తర్వాత, న్యాయమూర్తి పంజాబ్ ప్రభుత్వానికి నోటీసు జారీ చేశారు మరియు అమృతపాల్ సింగ్ కేసులో మిస్సింగ్‌తో రావాలని పంజాబ్ పోలీసులను కూడా ఆదేశించారు" అని ఆయన తెలిపారు.

## రాహుల్‌కు రెండేళ్లు జైలు

2019లో ప్రధాని నరేంద్ర మోదీ ఇంటిపేరుపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు గుజరాత్‌లోని సూరత్ కోర్టు గురువారం రెండేళ్ల జైలు శిక్ష విధించింది. భారత శిక్షాస్మృతి సెక్షన్లు 499, 500 కింద గాంధీని దోషిగా నిర్ధారించిన చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ హెచ్‌హెచ్ వర్మ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసి, పై కోర్టులో అప్పీలు చేసుకునేందుకు వీలుగా శిక్షను 30 రోజుల పాటు సస్పెండ్ చేసిందని కాంగ్రెస్ నేత తరపు న్యాయవాది బాబు మంగూ కియా తెలిపారు. తీర్పు వెలువడే సమయంలో గాంధీ కోర్టులో ఉన్నారు. దొంగలందరికీ మోదీ అనే సాధారణ ఇంటిపేరు ఎలా వచ్చిందంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే, గుజరాత్ మాజీ మంత్రి పూర్ణేష్ మోదీ చేసిన ఫిర్యాదు చేశారు. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు కర్ణాటకలోని కోలార్‌లో జరిగిన ర్యాలీలో వయనాడ్‌కు చెందిన లోక్‌సభ ఎంపీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'నా మతం సత్యస్త, అహింసపై ఆధారపడింది. సత్యమే నా దేవుడు, అహింస దానిని పొందే సాధనం - మహాత్మా గాంధీ' అని కోర్టు తీర్పు వెలువడిన వెంటనే రాహుల్ హిందీలో ట్వీట్ చేశారు.

# జడ్జీలపై రిజుజు వ్యాఖ్యలకు మాజీ జడ్జి ఖండన

కొందరు రిటైర్డ్ జడ్జీలను 'భారత వ్యతిరేకులు' అని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు అనడంపై ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి రేఖా శర్మ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మార్చి 18న జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో న్యాయ మంత్రి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావి స్తూ, వైర్ న్యూస్ పోర్టల్ కోసం జర్నలిస్ట్ కరణ్ థాపర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జస్టిస్ శర్మ ఇలా అన్నారు: "ఇలాంటి పదాల వ్యక్తీకరణ ఒక వ్యక్తి నుంచి రావడం చాలా దురదృష్టకరం. దేశ న్యాయ మంత్రి, మాటల్లో అనవసరమైన దూకుడు ఉందని నేను భావిస్తున్నాను. అవి నా దృష్టిలో ముప్పుతో సమానం. ఇది ఒక విధంగా అసమ్మతిని గగ్గోలు పెట్టే ప్రయత్నం కూడా! న్యాయమూర్తులు ఎవరు ఏ సందర్భంలో వారిని దేశ వ్యతిరేకులుగా పేర్కొంటున్నారో నాకు తెలియదు. అయితే రిటైర్డ్ జడ్జీలపై ఆయన ఇంత ఘాటైన పదాలను ఉపయోగిస్తుంటే ప్రత్యేకించి బయటకు రావాలసి వచ్చింది. ఇంటర్వ్యూయర్ కరణ్ థాపర్‌తో మాట్లాడుతూ, జస్టిస్ శర్మ రిజిజు 'న్యాయమూర్తుల జవాబు దారీతనంపై సెమినార్'గురించి ప్రస్తావిం చారు. భారత మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ యు.యు.లలిత్ ఫిబ్రవరి 18న న్యూఢిల్లీలో న్యాయ నియామకాలకు సూత్రాలు, ముసాయిదా అనే అంశంపై జరిగిన సెమినార్‌లో జస్టిస్ లలిత్, పలువురు ఉన్నత న్యాయస్థానాల రిటైర్డ్ న్యాయమూర్తులు పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌క్యాంపెయిన్ ఫర్ జ్యుడీషియల్ అకౌంటబిలిటీ అండ్ రిఫార్మ్స్ ఈ సెమినార్‌ని నిర్వహించింది. 'ఎవరు దేశ వ్యతిరేకులు? నా ఉద్దేశం ప్రకారం ఆయన వారిని అమృతపాల్ సింగ్‌తో సమానం చేస్తున్నారనిపిస్తోం'దని జస్టిస్ శర్మ వ్యాఖ్యానించారు. ఇటీవల ఒక సమావేశంలో రిజిజు ఇలా అన్నారు 'ఈ మధ్య ఒక సెమినార్ జరిగింది. న్యాయమూర్తుల నియామకాల్లో జవాబుదారీతనం అనేది సెమినార్‌లోని అంశం. అయితే దేశ న్యాయవ్యవస్థను ప్రభుత్వం ఏవిధంగా ఆధీనంలోకి తీసుకుంటుందనే దానిపై రోజంతా చర్చ సాగింది. విశ్రాంత న్యాయమూర్తులలో కొందరు, బహుశా ముగ్గురు లేదా నలుగురు, ఆ భారత వ్యతిరేక ముఠాలో కొంతమంది కార్యకర్తలు ఉన్నారు. ఈ వ్యక్తులు భారత న్యాయవ్యవస్థను ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించాలని ప్రయత్నిస్తున్నా'రని వ్యాఖ్యానించారు.

## ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ నిషేధం మళ్లీ అసెంబ్లీ ఆమోదం

ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్‌పై నిషేధం విధించే బిల్లును రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి పునఃపరిశీలన కోసం ప్రభుత్వానికి తిరిగి పంపిన వారం రోజుల తర్వాత తమిళనాడు అసెంబ్లీ గురువారం మరోసారి ఏకగ్రీవంగా ఆమోదించింది. బిల్లును పైలట్ చేస్తూ ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ప్రాణనష్టాన్ని ప్రస్తావిస్తూ హృదయం కదిలించివేస్తోందని, ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్‌లో డబ్బు పోగొట్టుకుని చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. పలువురు సభ్యులు బిల్లుపై తమ మద్దతు తెలుపుతూ గవర్నర్ రవిని వాపస్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడారు.

## అమృత ఫడ్నవీస్ కేసులో ఎఫ్ఐఆర్

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ భార్య అమృతను బ్లాక్‌మెయిల్ చేసి లంచం ఇవ్వడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అనిక్ష జైసింఘానీ చేతిరాత, వాయిస్ నమూనాలు ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం ముంబై పోలీసులు సేకరించినట్లు అధికారి గురువారం తెలిపారు. అనుమానిత బుకీ అనిల్ జైసింఘాని కుమార్తె అనిక్ష మార్చి 16న అమృతకు ఒక క్రిమినల్ కేసులో జోక్యం చేసుకుని బెదిరించినందుకు కోటి రూపాయలు ఇవ్వడానికి ప్రయత్నించిన నేరం పై అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితుడైన అనిల్ జైసింఘానిని మార్చి 20న గుజరాత్‌లో అరెస్టు చేశారు. సంబంధిత అధికారి ప్రకారం, అనిక్ష ఒక బ్యాగ్‌లో కోటి రూపాయల విలువైన కరెన్సీ నోట్లతో నింపిన వీడియోను చిత్రీకరించారు. ఫిర్యాదుదారు ఆమె నంబర్‌ను బ్లాక్ చేయ డంతో మరొక మొబైల్ నంబర్ నుంచి క్లిప్‌ను అమృతకు పంపారు.

## సిద్ధూ భార్యకు క్యాన్సర్, జైల్లో ఉన్న భర్తకు లేఖ



పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు నవజ్యోత్ సింగ్ సిద్ధూ భార్యకు స్టేజ్ 2 ఇన్వేసివ్ క్యాన్సర్ సోకింది. నవజ్యోత్ కౌర్ ట్విట్టర్‌లో ఈ వార్తను పంచుకున్నారు. 'ఆయన (నవజోత్ ఎస్ సిద్ధు) చేయని నేరానికి జైలులో ఉన్నారు. ఆయన్ని క్షమించండి. బయట ప్రతి రోజూ నీ కోసం ఎదురుచూస్తున్నా'రని ఆమె ట్వీట్ చేశారు. 'మీ కోసం ఎదురుచూశారు. మీకు మళ్లీ మళ్లీ న్యాయం నిరాకరించడం బాధాకరం. నిజం చాలా శక్తిమంతమైనది. కానీ అది మిమ్మల్ని మళ్లీ మళ్లీ పరీక్షలకు గురిచేస్తుంది. మీ కోసం వేచి ఉండలేను. ఎందుకంటే ఇది స్టేజ్ 2 ఇన్వాసివ్ క్యాన్సర్. ఎవరినీ నిందించకూడదు ఎందుకంటే ఇది విధి నిర్ణయ'మని ఆమె పేర్కొన్నారు. నవజ్యోత్ సింగ్ సిద్ధూ 1988లో జరిగిన రోడ్ రేజ్ డెత్ కేసులో ఒక సంవత్సరం జైలు శిక్షపై పాటియాలా సెంట్రల్ జైలులో ఉన్నారు.

# ప్రపంచం

# చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రిన్స్ హ్యారీకి వీసా దరఖాస్తును బహిర్గతం చేయాలంటూ అమెరికాలోని వాషింగ్టన్‌లో ఉన్న ది హెరిటేజ్ ఫౌండేషన్ అనే సంస్థ వ్యాజ్యం దాఖలు చేసింది. గతంలో కొన్ని సందర్భాల్లో మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లు 'స్పేర్' ఆత్మకథలో హ్యారీ అంగీకరించారని.. ఇందుకు సంబంధించిన వాస్తవాలు పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొంది




## హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ (HRM) లో ఉచిత శిక్షణ మరియు ఉద్యోగం అవకాశం

### ఎన్ఆర్ఐ టిడిపి సెల్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎంపవర్మెంట్ సెంటర్లో...

ప్రస్తుత కాలంలో ఐటీ కి సంబంధించిన ఉద్యోగాలతో పాటు హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ లలో (HRM) కూడా ఎన్నో రకాలైనటువంటి ఉద్యోగాలకు చాలా డిమాండ్ ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నారై టీడీపీ సెల్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎంపవర్మెంట్ సెంటర్లో ఈనెల 27వ తారీకు నుండి హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ కోర్సులో ఎంతో అనుభవం ఉన్న వారితో ఒక నెలపాటు ఉచితంగా తెలుగుదేశం పార్టీ



కార్యాలయంలో శిక్షణను 27 మార్చి 2023 న ప్రారంభించబోతున్నారు. దీనితోపాటు ఇంగ్లీషులో కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా నేర్పబడును. ట్రైనింగ్ అనంతరం యూఎస్ఏ బేస్డ్ కంపెనీలలో మంగళగిరి లేదా హైదరాబాదులలో ఉద్యోగ అవకాశం కల్పించబడును.

ఆసక్తి గలవారు వెంటనే www.nritdp.comలో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా గానీ లేదా నేరుగా తెలుగుదేశం కార్యాలయానికి గానీ వచ్చి సంప్రదించవచ్చు.

## యుఎస్‌లనో ఉద్యోగార్థుల కోసం సడలింపులు

వాషింగ్టన్ - వ్యాపారం లేదా పర్యాటక వీసాపై అమెరికా వెళ్లే వ్యక్తులు బి-1, బి-2 వీసాలున్నటికీ కొత్త ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్వ్యూల్లో కూడా హాజరుకావచ్చని అమెరికా ప్రకటించింది. అయితే కాబోయే ఉద్యోగులు తప్పనిసరిగా దీన్ని నిర్ధారించుకోవాలి. కొత్త పాత్రను ప్రారంభించే ముందు వారు తమ వీసా స్థితిని మార్చుకోవాలి. బి-1, బి-2 వీసాలు సాధారణంగా బి వీసాలు'గా సూచిస్తారు. అవి యునైటెడ్ స్టేట్స్‌లో విస్తృత శ్రేణి ఉపయోగాల కోసం జారీ అయ్యే అత్యంత సాధారణ రకాల వీసాలు. బి-1 వీసా ప్రధానంగా స్వల్పకాలిక వ్యాపార పర్యటనల కోసం జారీ చేస్తారు. అయితే బి-2 వీసా ప్రధానంగా పర్యాటక ప్రయోజనాల కోసం ప్రయాణానికి జారీ అవుతుంది.

## నన్ను మట్టుబెట్టేందుకు ప్రభుత్వం కుట్ర: ఇమ్రాన్ ఖాన్



లాహోర్ - తన సోదరి బెనజీర్ భుట్టో అధికారంలో ఉన్నప్పుడు పోలీసుల కాల్పుల్లో మరణించిన ముర్తజా భుట్టో తరహాలోనే తనను హత్య చేసేందుకు పీఎంఎల్-ఎన్ నేతృత్వంలోని ప్రభుత్వం కుట్ర పన్నిందని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) ఛైర్మన్ ఖాన్, తన మద్దతుదారులకు వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ ఆరోపణ చేశారు. గత ఏడాది నవంబర్‌లో పంజాబ్ ప్రావిన్స్‌లో నిరసన కవాతు సందర్భంగా ఖాన్‌ను తీసుకెళ్తున్న కంటైనర్ మౌంటెడ్ ట్రక్కుపై గుర్తు తెలియని ముష్కరులు కాల్పులు జరిపినప్పుడు ఇమ్రాన్‌ఖాన్ హత్యాయత్నం నుంచి తప్పించుకున్నారు. 'ఇప్పుడు మరో ప్లాన్ వేశారు. నేను ప్రతి ఒక్కరికీ, న్యాయవ్యవస్థకు, ముఖ్యంగా పంజాబ్ పోలీసులకు నాపై జరుగుతున్న కుట్ర గురించి చెబుతున్నా'ననిను" ఆయన చెప్పారు.

## తైవాన్ చుట్టూ చైనా యుద్ధ నౌకలు

తైపీ- తైవాన్ చుట్టూ మంగళవారం 10 చైనా సైనిక విమానాలు, రెండు యుద్ధ నౌకలు తిరుగుతున్నట్లు గమనించిన విషయాన్ని జాతీయ రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంఎన్‌డీ) తెలిపింది. గత సోమవారం ఉదయం 6 గంటల నుంచి మంగళవారం ఉదయం 6 గంటల మధ్య తైవాన్ చుట్టూ సైనిక విమానం, నౌకాదళ నౌకలను గుర్తించారు. తైవాన్ విమానాలు, నౌకాదళ నౌకలను పంపింది. పీఎల్‌ఏ విమానం, నౌకలను పర్యవేక్షించడానికి భూమి ఆధారిత క్షిపణులను ఉపయోగించినట్లు తైవాన్ న్యూస్ నివేదించింది. ఎంఎన్‌డీ అందించిన వివరాల ప్రకారం, 10 పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) విమానాలో మూడు తైవాన్ ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్ (ఏడీఐజడ్)లో ట్రాక్ చేయబడ్డాయి.

## గూగుల్ లేఆఫ్‌లపై పిచాయ్‌కు ఉద్యోగుల బహిరంగ లేఖ



కాలిఫోర్నియా - లేఆఫ్ ప్రక్రియలో తమకు మెరుగైన పరిహారం అందించాలని గూగుల్ పేరెంట్ ఆల్ఫాబెట్ ఇంక్.లో దాదాపు 1,400 మంది ఉద్యోగులు కోరారు. కంపెనీ 12,000 ఉద్యోగాలను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుందర్ పిచాయ్‌నుద్దేశించి వారు బహిరంగ లేఖ రాశారు. ఉద్యోగులు కొత్త నియామకాలను స్తంభింపజేయడం, నిర్బంధానికి ముందు స్వచ్ఛంద తొలగింపులను కోరడం, ఉద్యోగ ఖాళీల కోసం తొలగించిన కార్మికులకు ప్రాధాన్యమివ్వడం, షెడ్యూల్ చేసిన కాలాలను పూర్తి చేయడానికి కార్మికులను అనుమతించడం వంటి అనేక డిమాండ్లను ఉద్యోగులు లేఖలో ప్రస్తావించారు. తీవ్ర ఘర్షణలు లేదా ఉక్రెయిన్ వంటి మానవతా సంక్షోభాలు ఉన్న దేశాల నుంచ ఉద్యోగులను తొలగించడాన్ని నివారించడానికి, వారి ఉద్యోగాలతో పాటు వీసా లింక్డ్ రెసిడెన్సీని కోల్పోయే ప్రమాదం ఉన్నవారికి అదనపు మద్దతు అందించాలని కార్మికులు ఆల్ఫాబెట్‌కు విజ్ఞప్తి చేశారు. కరోనా మహమ్మారి అనంతర తిరోగమనంలో ఖర్చును తగ్గించాలని పెట్టుబడిదారుల ఒత్తిడి కారణంగా జనవరిలో ఆల్ఫాబెట్ తన వర్క్‌ఫోర్స్‌లో ఆరుశాతం మందిని తగ్గించుకుంటామని చేసిన ప్రకటన ఈ వినతికి నేపథ్యంగా పేర్కొనవచ్చు. మెటా ప్లాట్‌ఫారమ్‌లు ఇంక్. అమెజాన్.కామ్ ఇంక్. మైక్రోసాఫ్ట్ కార్ప్ ఇటీవలి నెలల్లో హెడ్‌కౌంట్‌ను తగ్గించిన ఇతర టెక్ దిగ్గజాలలో ఉన్నాయి.

## సమావేశం కాని న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ

న్యూయార్క్ - మార్చి 22, 2023న న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ సమావేశం జరగలేదు. పోర్న్ స్టార్‌కి చెల్లించిన డబ్బుపై మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఛార్జీ విధించాలా వద్దా అనే నిర్ణయం మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రహస్యంగా పనిచేసే ప్యానెల్, సాధారణంగా సోమవారం, బుధ, గురువారాల్లో మధ్యాహ్న వేళల్లో సమావేశమవుతుంది. ఇది మాజీ అధ్యక్షుడిపై చరిత్రాత్మక నేరారోపణపై ఓటింగ్ ఎప్పుడు జరుగుతుందో తెలియడం లేదు.

## శతాబ్దంలో రాని మార్పు వస్తోంది: బీజింగ్, మాస్కో

లండన్ - 100 ఏళ్లలో జరగని మార్పు వస్తోందని, దానిని నడిపిస్తున్నామని చైనా, రష్యాలు సంయుక్తంగా ప్రకటించాయి. రష్యన్ పర్యటన ముగించుకుని చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ మాస్కో నుంచి బయలుదేరినప్పుడు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మార్పు రాబోతోందని ప్రకటించినట్లు మీడియా తెలిపింది. 100 సంవత్సరాలోం జరగని మార్పు రాబోతోందని, తాము కలిసి ఈ మార్పును నడిపిస్తామని పుతిన్ వ్యాఖ్యానించారు. పశ్చిమ దేశాల్లో ఆందోళనలు రేకెత్తించడం ఖాయమని పుతిన్ అన్నారని డైలీ మెయిల్ నివేదించింది. ఇద్దరు నాయకులు "కొత్త శకం" అని ప్రకటించిన తరువాత జిన్‌పింగ్ విమానం బుధవారం మాస్కో విమానాశ్రయం నుంచి బయలుదేరింది. రష్యన్, చైనీస్ జాతీయ గీతాలను ప్లే చేసిన గౌరవ వందనాన్ని జిన్‌పింగ్ స్వీకరించారని వార్తాసంస్థ తెలియజేసింది.

## ముంచుకొస్తున్న నీటి ఎద్దడి

పర్యావరణ మార్పుల కారణంగా మధ్య ఆఫ్రికా, తూర్పు, ఆసియాలతో పాటు దక్షిణ అమెరికాలోని కొన్ని ప్రాంతాలు సీజన్ల వారీ నీటి కొరతను ఎదుర్కొంటా యని, ఇప్పటికే గడ్డు పరిస్థితుల్లో ఉన్న పశ్చిమాసియా, సహారా పరీవాహక ప్రాంతాలు దుర్భర భవిష్యత్తు వైపు పయనిస్తున్నాయని నివేదిక హెచ్చరించింది. సగటున ప్రపంచ జనాభాలో 10 శాతం మంది కటిక నీటి కొరత ఉన్న దేశాల్లో నివసిస్తుండగా, 350 కోట్ల మంది ప్రజలు ఏడాదికి కనీసం ఒక నెల నీటి కొరతను ఎదుర్కోవాల్సి వస్తోందని ఐరాస అనుబంధ సంస్థ యునెస్కో నివేదిక ఒకటి వెల్లడించింది.

సాంకేతికం

చైతన్యరథం

https://www.telugudesam.org/



హెచ్ఎండీ గ్లోబల్ తక్కువ ధరలోనే ఉపయోగకరమైన ఫీచర్లతో నోకియా సీ12 ప్రో ఎంట్రీ లెవల్ ఫోన్ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఒక్టాకోర్ ప్రాసెసర్, 2జీబీ వర్చువల్ రామ్ సపోర్ట్‌తో క్లీన్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో వస్తున్నది.

# భారత్‌లోకి చాట్‌జీపీటీ ప్లస్

## నెలవారీ సబ్‌స్క్రిప్షన్‌తో బెనిఫిట్స్ ఇవీ




భారత్ యూజర్లకు కూడా చాట్‌జీపీటీ అందుబాటులోకి వచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్‌తో ఓపెన్ ఏఐ స్టార్టప్ రూపుదిద్దిన చాట్‌జీపీటీ చాట్‌బోట్ సబ్‌స్క్రిప్షన్‌కు 'చాట్‌జీపీటీ ప్లస్ పేరుతో భారత్‌లోనూ ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. లేటెస్ట్ మోడల్ జీపీటీ-4తోపాటు పూర్తిగా చాట్‌జీపీటీ చాట్‌బోట్ సేవలు అందుబాటులోకి తెస్తామని ధృవీకరించింది. భారత్‌లో చాట్‌జీపీటీ ప్లస్ సబ్‌స్క్రిప్షన్ చార్జీ 20 డాలర్లు అంటే మన కరెన్సీలో దాదాపు రూ.1650. ఇప్పటి వరకు చాట్‌జీపీటీ సేవలు యూజర్లుకు ఉచితంగా లభించేవి. పెయిడ్ సబ్‌స్క్రిప్షన్‌తో చాట్‌జీపీటీ సేవలు పొందడంలో ప్రాధాన్యం లభిస్తుంది. నూతన ఫీచర్లు తేలిగ్గా పొందడానికి వీలు కలుగుతుంది.

### ఇవీ చాట్‌జీపీటీ ప్లస్ బెనిఫిట్లు

చాట్‌జీపీటీ ప్లస్ సబ్‌స్క్రిప్షన్ పలు ప్రయోజనాలతో యూజర్ల ముంగిట్లోకి వస్తున్నది. అధిక డిమాండ్ ఉన్నా చాట్‌జీపీటీ ప్లస్ సబ్‌స్క్రిప్షన్ పొందిన వారు దాన్ని యాక్సెస్ చేసుకోవడం తేలికవుతుంది. ఫ్రీ ప్లాన్‌లో గిరాకీ తక్కువగా ఉన్నప్పుడు యాక్సెస్ చేసుకోవచ్చు. ఫ్రీ ప్లాన్ యూజర్లకు డిమాండ్ తగ్గిన తర్వాత సేవలందిస్తామని చాట్‌జీపీటీ చాట్‌బోట్ చెప్పే అవకాశాలు ఉన్నాయి. ఈ చాట్‌జీపీటీ ఏఐ టూల్ వైరల్ అయినా కొద్దీ తరుచుగా ఫ్రీ యూజర్లకు అందుబాటులోకి రావడం లేదు. సబ్‌స్క్రిప్షన్ పెయిడ్ యూజర్లు శరవేగంగా స్పందించే టర్బో ఆప్టిమైడ్ లాంగ్వేజ్ మోడల్ 'టర్బో'లో అనుసంధానమయ్యేందుకు వెసులుబాటు ఉంటుంది. పెయిడ్ యూజర్లు రెగ్యులర్ మోడ్ లేదా టర్బో మోడ్ మధ్య ఏదో ఒకటి ఎంచుకోవచ్చు.

చాట్‌జీపీటీ ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తన పెయిడ్ యూజర్లకు లేటెస్ట్ మోడల్ జీపీటీ-4 సేవలు అందుకోవచ్చు. ఇది ప్రస్తుతం చాట్‌జీపీటీ ప్లస్ సబ్‌స్క్రైబర్లకు మాత్రమే లభిస్తుంది. న్యూ ఫీచర్లు యాక్సెస్ పొందడానికి ప్రాధాన్యం కల్పిస్తారు. అంతే కాదు హయ్యర్ యూసేజ్ లిమిట్‌లో చాట్‌జీపీటీ ప్లస్ సేవలు పొందొచ్చు. ఒకవేళ తరుచుగా మీరు చాట్‌జీపీటీలోకి వెళ్లి పదేపదే రిక్వెస్ట్‌లు పంపడం వల్ల మీకు 'ఎర్రర్'లు రావచ్చు. అయితే పెయిడ్ సబ్‌స్క్రైబర్లు తమ యూసేజ్ లిమిట్ గురించి ఆందోళన చెందనవసరం లేదు.

టెక్‌న్యూస్



### ట్వీటర్ ఫాలోవర్‌ను ఈజీగా తొలగించండి

ట్విటర్‌లో ఎక్కువమంది ఫాలోవర్లు ఉండటం గొప్ప విషయమే. అయితే సంఖ్య ఎక్కువగా ఉండటమే కాదు. మంచి ఫాలోవర్లు ఉండటమూ ముఖ్యమే. అప్పుడే మన అభిప్రాయాలు ఎక్కువమందికి చేరటానికి అవకాశముంటుంది. కాబట్టి జాబితాను పరిశీలించి. సరిపడని ఫాలోవర్లను తొలగించుకోవటమే మంచిది. దీన్ని తేలికగానే చేసుకోవచ్చు. డెస్క్‌టాప్ మీద..ట్విటర్ ఖాతాకు లాగిన్ కావాలి. ఎడమవైపు జాబితాలో కనిపించే ప్రొఫైల్ మీద క్లిక్ చేయాలి. ఫాలోవర్స్ మీద క్లిక్ చేస్తే వారి జాబితా కనిపిస్తుంది. ఫాలోవర్ పేరు పక్కన ఉండే అడ్డం మూడు చుక్కల మీద నొక్కితే మ్యూట్. రిమూవ్. బ్లాక్. రిపోర్టు ఫీచర్లు ఉంటాయి. వీటిల్లో రిమూవ్ ఫాలోవర్‌ను ఎంచుకుంటే సరి. మొబైల్ యాప్ ద్వారా ఫాలోవర్లను తొలగించుకోవటానికి వీలుండదు. కాబట్టి మొబైల్ ఫోన్‌లోనైతే ట్విటర్ వెబ్‌బ్రౌజర్ ద్వారా లాగిన్ అయ్యి రిమూవ్ చేసుకోవాల్సి ఉంటుంది.

'టెక్'కేర్

### భారత్‌లో యాపిల్ తొలి రిటైల్ స్టోర్

టెక్ దిగ్గజం యాపిల్వ చ్చే నెలలో భారత్‌లో తన తొలి రిటైల్ స్టోర్‌ను ప్రారంభించనుంది. ఢిల్లీ, ముంబైల్లో ఆఫ్‌లైన్ స్టోర్స్ ప్రారంభించేందుకు కంపెనీ సన్నాహాలు చేపట్టింది. ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్ మాల్ (బాంద్రా ఈస్ట్)లో ఏప్రిల్‌లో తొలి స్టోర్‌ను యాపిల్ ప్రారంభించనుండగా ఆపై ఢిల్లీలోని సెలెక్ట్ సిటీవాక్ మాల్ (సాకేత్)లో రెండవ స్టోర్‌ను ఏప్రిల్ నుంచి జూన్ లోగా ప్రారంభించనుంది. ముంబైలో యాపిల్ స్టోర్ 22,000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిఉంటుందని చెబుతున్నారు. ఢిల్లీ స్టోర్ 10,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో కొలువుతీరనుంది. రెండు స్టోర్ల నిర్మాణ పనులు దాదాపు తుది దశలో ఉన్నాయని సమాచారం. ముంబైలో జరిగే స్టోర్ లాంచ్ ఈవెంట్‌కు యాపిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (రిటైల్, పీపుల్) డెర్డ్రే ఒబ్రెయిన్ హాజరు కానున్నారు.

# చాట్‌జీపీటీ ప్రత్యామ్నాయంపై ఐఐటీ మద్రాస్ కసరత్తు

ఇంటరాక్టివ్ ఏఐ టూల్ చాట్‌జీపీటీ టెక్ ప్రపంచంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. గత ఏడాది నవంబర్‌లో చాట్‌జీపీటీ లాంఛ్ కాగా రోజురోజుకూ దీనికి విశేష ఆదరణ లభిస్తోంది. వివిధ ప్రశ్నలకు, సమస్యలకు ఏఐ చాట్‌బాట్ చిటికెలో పరిష్కారాలను, సమాధానాలను ఇస్తూ యూజర్ల నుంచి మంచి స్పందనను రాబడుతోంది. క్లిష్టమైన కోడింగ్ నుంచి మ్యాథ్స్ ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయడం, వ్యాసాలు, కవితలు రాయడం వరకూ ఏఐ చాట్‌జీపీటీ యూజర్లకు పలు రకాలుగా సాయపడుతోంది. హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లోనూ చాట్‌జీపీటీ స్పందిస్తుండగా, ప్రాంతీయ భాషలపై అంతగా పట్టు లేదని వెల్లడవుతోంది. ప్రాంతీయ భాషలను తాను సరిగ్గా అవగతం చేసుకోలేకపోతున్నానని కన్నడ భాష గురించి ఓ యూజర్ అడిగిన ప్రశ్నకు ఏఐ టూల్ బదులిచ్చింది. ప్రాంతీయ భాషలపై ప్రధానంగా దృష్టిసారిస్తూ చాట్‌జీపీటీకి ప్రత్యామ్నాయాన్ని అభివృద్ధి చేసేందుకు ఐఐటీ మద్రాస్ కసరత్తు సాగిస్తోంది. ఈ దిశగా త్వరలో తమ సంస్థ సన్నాహాలు చేపడుతుందని ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వీ. కామకోటి తెలిపారు. అయితే ఏయే ప్రాంతీయ భాషలపై పట్టు ఉండేలా ఏఐ టూల్‌ను డెవలప్ చేస్తారనే వివరాలను ఆయన వెల్లడించలేదు. ప్రభుత్వం ఈలెర్నింగ్ కోసం చేపట్టిన స్వయం ప్లాట్‌ఫాం ద్వారా సమకూరిన డేటా ద్వారా మ్యాథ్స్ చాట్. ఫిజిక్స్ చాట్ వంటి చాట్ ఇంజనీరింగ్ వేదికల ఏర్పాటు సాధ్యమేనని కామకోటి చెప్పుకొచ్చారు. ఇక చాట్‌జీపీటీ ప్రస్తుతం ఇంగ్లీష్‌లోనే అందుబాటులో ఉండటంతో ట్రాన్స్‌లేషన్ కూడా ప్రత్యామ్నాయంగా ముందుకొస్తోంది. బహుభాషా వేదికగా ఏఐ టూల్‌ను తాము తీసుకువస్తే చాట్‌జీపీటీ కంటే అది పెద్దవిషయం అవుతుందని ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ పేర్కొన్నారు. తాము కచ్చితంగా ఈ దిశగా ఇప్పటికిప్పుడు కాకున్నా రాబోయే రోజుల్లో సన్నాహాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం

త్రివిక్రమ్ నా కోసం స్క్రిప్ట్ రాయాలని చెప్పారు. ఒకవేళ ఆయనతో నేను సినిమా తీస్తే అది నా జీవితంలో కచ్చితంగా ఒక అద్భుతమైన చిత్రంగా నిలిచిపోతుంది. భవిష్యత్తులో ఆ అవకాశం వస్తుందని ఆశిస్తున్నాను. - నాని



NTR 30 **23**

ఎన్టీఆర్ 30వ చిత్రానికి ముహూర్తం ఖరారైంది. ఈ సినిమా ఈనెల 23న పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభం కానుంది.



## శకుంతల పాత్ర పోషించినందుకు చాలా సంతోషంగా ఉంది

గుణశేఖర్ తెరకెక్కించిన 'శాకుంతలం' సినిమా ఏప్రిల్ 14వ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో తన పాత్ర గురించి వివరించింది. దీనికి సంబంధించిన వీడియో సామ్ తన ఇన్‌స్టాలో షేర్ చేసింది. శకుంతల పాత్ర గురించి సమంత వివరించింది. ఇక ఈ షూటింగ్‌ను ఎంతో ఎంజాయ్ చేసినట్లు సామ్ తెలిపింది. "అడవి, జంతువుల పాత్రలు నాలోని చిన్నపిల్లని గుర్తుచేశాయి. శకుంతల లాంటి గొప్ప పాత్ర పోషించినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమాను ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారనే నమ్మకం నాకుంది. ఈ చిత్రం చూశాక అంతా గర్వపడతారు" అని సామ్ తెలిపింది. ప్రస్తుతం ఈ వీడియో వైరలవుతోంది. ఇది చూసిన నెటిజన్లు సినిమా కోసం ఎదురుచూస్తున్నామంటూ' కామెంట్స్ పెడుతున్నారు. ఇక సమంత ప్రస్తుతం 'ఖుషి' సినిమాలో నటిస్తోంది. దానితో పాటు సిటాడెల్' వెబ్‌సిరీస్‌లోనూ కనిపించనుంది.



## రంగమార్తాండకు సూపర్‌క్రేజ్.. కృష్ణవంశీ టీం భారీ కటౌట్స్

ఎమోషనల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన రంగమార్తాండ చిత్రం మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్‌లో ఆర్‌టీసీ ఎక్స్ రోడ్స్ లోని శాంతి థియేటర్ వద్ద ప్రకాశ్ రాజ్, రమ్యకృష్ణ, బ్రహ్మానందం, డైరెక్టర్ కృష్ణవంశీల 40 అడుగుల భారీ కటౌట్స్‌ఏర్పాటు చేశారు. ఈ భారీ కటౌట్స్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి. రంగమార్తాండలో బ్రహ్మానందం, ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ, అనసూయ భరద్వాజ్, శివాత్మిక రాజశేఖర్, రాహుల్ సిప్లిగంజ్, ఆదర్శ్ బాలకృష్ణ కీలక పాత్రల్లో నటించారు. హౌస్‌ఫుల్ మూవీస్-రాజ శ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాయి. రంగమార్తాండకు మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు. మన అమ్మానాన్నల కథ.. ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ చిత్రం కృష్ణవంశీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీగా నిలిచిపోనుందంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మార్చి 31 నుంచి మొదలు కాబోతుంది.



## ఐపీఎల్ నిబంధనల్లో మార్పులు చేసిన బీసీసీఐ

ఐపీఎల్‌లో కొత్త నిబంధనలు అమల్లోకి రాబోతున్నాయి. గతంలో లాగా కాకుం డా టాస్ వేసిన తర్వాత ఇరు జట్ల కెప్టెన్లు తమ తుది జట్లను ప్రకటించవచ్చు. దీనికి తోడు క్లాజ్ 1.2.9 ప్రకారం మ్యాచ్ మొదలయ్యే సమయానికి ప్రత్యర్థి కెప్టెన్‌ను సంప్రదించకుండా ఫైనల్ లెవన్‌లోనూ మార్పులు చేసే అవకాశముంటుంది. బ్యాటర్ బంతిని ఆడే ముందు వికెట్‌కీపర్ అటుఇటుగా కదిలే ప్రయత్నం చేస్తే అంపైర్ డెడ్‌బాల్‌గా ప్రకటించడంతో పాటు ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. నిర్ణీత సమయంలో ఓవర్ వేయకపోతే 30 గజాల అవతల నలుగురు ఫీల్డర్లకు మాత్రమే ఫీల్డింగ్ చేసే చాన్స్ ఉంటుంది.

**ఉమెన్ ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు**

యూపీ x ముంబై
(సా.7.30 నుంచి)

# చెన్నైలోనూ భారత్ ఓటమి సిరీస్, నెం-1 ర్యాంకు పాయె..



ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భారత జట్టు 2-1 తేడాతో ఓటమి పాలైంది. ముంబైలో విజయంతో ఆరంభించిన రోహిత్ సేన తర్వాతి మ్యాచ్‌ల్లో ఓడిపోవడంతో సిరీస్ చేజారింది. చెన్నైలో జరిగిన చివరి మ్యాచ్‌లో ఇండియా విజయానికి 270 పరుగులు మాత్రమే చేయాల్సి ఉండగా.. 49.1 ఓవర్లలో కేవలం 248 పరుగులకే ఆలౌటైంది. దీంతో సిరీస్‌తో పాటు వన్డేల్లో నంబర్ వన్ ర్యాంక్‌ను కూడా కంగారూలకు ఇచ్చేసింది. వన్డే సిరీస్ ముందు భారత క్రికెట్ జట్టు నంబర్ 1 జట్టుగా బరిలోకి దిగింది. టీమిండియా, ఆస్ట్రేలియా సమానంగా రేటింగ్ పాయింట్లు ఉన్నప్పటికీ, ఆస్ట్రేలియా దశాంశ పాయింట్ల తేడాతో ముందంజలో ఉంది. ఒకవేళ ఆస్ట్రేలియా ఈ సిరీస్‌ను 2-1తో ఓడిపోయి ఉంటే, ఆ జట్టు నాలుగో ర్యాంక్‌కు పడిపోయేది. న్యూజిలాండ్ రెండో స్థానానికి, ఇంగ్లండ్ మూడో స్థానానికి చేరుకునేవి. అయితే ఆస్ట్రేలియా భారత్‌ను తన సొంత మైదానంలో ఓడించింది. కాగా భారత్‌లో ఆడిన చివరి 3 వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా జట్టు 2 సిరీసుల్లో విజయం సాధించింది. 2019 సంవత్సరంలో, ఆస్ట్రేలియా 0-2 వెనుకబడినప్పటికీ వరుసగా మూడు మ్యాచ్‌లను గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈసారి కూడా ఆస్ట్రేలియా 0-1తో వెనుకబడి, మరోసారి వన్డే సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది.

చైతన్యరథం

# ఎన్టీఆర్ భవన్ లో టిటీడీపీ శ్రేణుల సంబరాలు

## మిఠాయిలు తినిపించి.. పటాకులు పేల్చి పెద్ద ఎత్తున సంబరాలు





ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ విజయం సాధించిన సందర్భంగా హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ ముందు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకొని నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబురాలు చేసుకున్నారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం తిరోగమనం ప్రారంభం అయిందని, ఇది ఆరంభం మాత్రమేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో పాటు తెలంగాణలో టీడీపీ గెలుపు చంద్రబాబు అభివృద్ధి విజన్, సంక్షేమ కార్యక్రమాలు దోహద పడనున్నాయని అన్నారు. మొన్న జరిగిన మూడు పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించడం, ఇప్పుడు ఎమ్మెల్యే కోటాలో పంచుమర్తి అనురాధ విజయం సాధించడం ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారని చెప్పడానికి నిదర్శనం. ప్రస్తుత పాలనలో అంతా చెడే జరుగుతున్నదని గ్రహించిన ప్రజలు మంచి జరిగిన చంద్రబాబు ప్రభుత్వ పాలనను కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీకి తెలుగు నామ సంవత్సరంలో ఈ విజయంతో శుభారాభం. ఈ విజయంతో పార్టీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో మార్చి 29న తేదీన ఎగ్జిబిషన్ గ్రౌండ్, నాంపల్లి, హైదరాబాద్ లో జరిగే 42వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను దిగ్విజయం చేయాలని ఇరు రాష్ట్రాల కార్యకర్తలను, నాయకులను కోరారు.జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ కంభంపాటి రామ్మోహన రావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో సైకో పాలన పోయి, సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2వ ప్రాధాన్యత ఓటు కూడా టీడీపీ అభ్యర్థులకు వేశారంటే టిడిపి రావాలని ఏపీ ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

# మార్చి 29న టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ సభ: కాసాని



హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈనెల 29వ తేదీన జరిగే తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ సభను పార్టీ శ్రేణులు అందరూ పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సభకు తెలంగాణ నలుమూలల నుంచే కాక ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా పెద్ద ఎత్తున నాయకులు హాజరవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో 28న ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గురువారం ఎన్టీఆర్ భవన్ లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన హైదరాబాద్, సికింద్రాబాద్, చెవేళ్ల, మల్కాజిగిరి పార్లమెంటుకు సంబంధించిన ముఖ్యనాయకులతో పార్టీ ఆవిర్భావ సభకు జనసమీకరణ సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సభ నిర్వహణపై నాయకులతో చర్చించి సభ విజయవంతం చేయడానికి, ఏర్పాట్లపై సూచనలు, అభిప్రాయాలు, సలహాలు తీసుకున్నారు. అనంతరం కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తేవడానికి పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ సభను హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయడం ద్వారా తెలుగుదేశం పార్టీ జెండాను అన్ని గ్రామాలలో రెపరెపలాడే విధంగా మనమందరం ప్రయత్నం చేయాలని అన్నారు. టిడిపికి క్రమశిక్షణ గల పార్టీ శ్రేణులు ఉన్నారనే ధైర్యంతో పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాలను తీసుకుంటున్నామని అన్నారు.ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని విజయవంతం చేయాలని కాసాని జ్ఞానేశ్వర్ కోరారు. రాష్ట్రంలో 93 నియోజకవర్గాలలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్, చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి పంచినప్పుడు ప్రజల నుండి వచ్చిన అనూహ్య స్పందన చూస్తున్నాం. కరపత్రాలు మళ్లీ మళ్లీ అడిగి తీసుకొని వెళ్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ భగవంతుడి రూపంలో వచ్చి తెలుగుదేశం పార్టీని స్థాపించి బీద, బడుగు వర్గాలకు పెద్దపీట వేసి, రాజకీయ భాగస్వామ్యాన్ని కల్పించారని అన్నారు. తద్వారా బీసీలు, అణగారిన వర్గాలకు ఎన్టీఆర్ స్ఫూర్తినిచ్చారని, దీనిని చంద్రబాబు కొనసాగిస్తున్నారని అన్నారు. పొలిట్ బ్యూరోసభ్యులు రావుల చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ దేశానికి ప్రజలకు, సమాజానికి తెలుగుదేశం పార్టీచేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ సందర్భంగా వినూత్నంగా గుర్తు చేద్దామని అన్నారు. మార్చి 28వ తేదిన ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పొలిట్ బ్యూరో సమావేశం ఉంటుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి పెద్ద ఎత్తున నాయకులు వస్తున్నారని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని అందరం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనిచేద్దామని అన్నారు. హైదరాబాద్ మహానగర పరిధిలోని 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సందర్భంగా పసుపు మయం చేయాలని సూచించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పార్టీ కో-ఆర్డినేటర్ కంభంపాటి రామ్మోహన్రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను హైదరాబాద్లో నిర్వహించాలని జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూచించారని అన్నారు. ఈ సభ చాలా ప్రాముఖ్యత కలిగిన సభ అని అన్నారు. రెండు రాష్ట్రాల నుంచి ప్రముఖులు సభలో పాల్గొంటారని అన్నారు. ప్రతి డివిజన్లో మన పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రదర్శించే విధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధులు నన్నూరి నర్సిరెడ్డి, ప్రేమకుమార్ జైన్, తిరునగరి జ్యోత్స్న, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సామా భూపాల్ రెడ్డి, అలీ మస్కతి, రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, అజ్మీర రాజునాయక్, జివిజి నాయుడు, షేక్ ఆరీఫ్, పి.సాయిబాబా, సుభాష్ యాదవ్, శ్రీపతి సతీష్, పొగాకు జయరాం, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలి

ఎన్టీఆర్ భవన్ నుంచి తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తెలుగుదేశం పార్టీ నాయకులతో గురువారం టెలికాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్చి 29న, హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సభ నిర్వహణపై చర్చించారు.ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ మార్చి 29వ తేదీన జరిగే పార్టీ ఆవిర్భావ సభకు రాష్ట్రం నుండే కాక ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా పొలిట్ బ్యూరో సభ్యులు వస్తున్నందున డివిజన్ల వారీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని శ్రేణులకు సూచించారు. డివిజన్, నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని అన్నారు. ఇంటింటి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. పార్టీ ఆవిర్భావ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఈ సందర్భంగా కోరారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వస్తున్న పెద్ద నాయకులను స్వాగతం పలుకుతూ.పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నగరంలోని ప్రతి డివిజన్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసుకొని ఆవిర్భావ సభకు బయలుదేరి రావాలని అన్నారు.పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ మాట్లాడుతూ 41 సంవత్సరాలు పూర్తి చేసుకొని 42వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా మార్చి 29వ తేదీన హైదరాబాద్లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరుపుకుంటున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసి దిగ్విజయం చేసుకుందామని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన 50 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తయారు చేయడం జరిగిందని, వీటిని ఫ్లెక్సీలలో, పోస్టర్లలో ఉపాయోగించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ అబ్జర్వర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.